# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

గురువారం, ఆగస్టు 1, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## యూపీఎస్సీ ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్



దిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కు కొత్త ఛైర్‌పర్సన్ వచ్చారు. 1983 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి ప్రీతిసుదాన్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఆమె యూపీఎస్సీ సభ్యురాలిగా పనిచేస్తున్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఇటీవల మనోజ్ సోనీ యూపీఎస్సీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. 2029 మే 15 వరకూ పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన ఐదేళ్ల ముందుగానే వ్యక్తిగత కారణాలతో వైదొలిగిన సంగతి తెలిసిందే. గుజరాత్‌లోని స్వామినారాయణ్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక కేంద్రానికి చెందిన అనుపం మిషన్‌లో నిష్కామ కర్మ యోగిగా చేరి.. ఆ కేంద్రానికి శేష జీవితాన్ని అంకితం చేసేందుకే పదవిని వదులుకున్నట్లు గతంలో అధికార వర్గాలు వెల్లడించాయి.

# రాష్ట్ర ప్రజలకు నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ

**ఆయనతో ప్రమాణం చేయించిన**

**హైకోర్టు సీజే జస్టిస్ ఆలోక్ అరాధే**

**హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: "సుసంపన్న వారసత్వం, అపార వనరులున్న తెలంగాణ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తా. సవాళ్లను ఉమ్మడిగా అధిగమించి ప్రగతి లక్ష్యాలను సాధించుకుందాం" అంటూ రాష్ట్ర ప్రజలకు నూతన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి గవర్నర్‌గా వ్యవహరించిన రాధాకృష్ణన్‌ను మహారాష్ట్రకు, త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మను తెలంగాణకు గవర్నర్‌లుగా నియమిస్తూ ఇటీవల రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం సాయంత్రం 5.03 గంటలకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే జిష్ణుదేవ్ వర్మతో నూతన గవర్నర్‌గా ప్రమాణం చేయించారు. అనంతరం జస్టిస్ ఆలోక్ అరాధే, సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం తన మంత్రివర్గ సహచరులను పరిచయం చేశారు. తర్వాత మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి గవర్నర్ ఫొటో దిగారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, సీఎస్ ఎ.శాంతికుమారి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు హాజరయ్యారు.

**గొప్ప సాంస్కృతిక వారసత్వ స్ఫూర్తిని తీసుకొచ్చా**

కార్యక్రమం అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం గవర్నర్ కార్యాలయం లేఖ విడుదల చేసింది. "తెలంగాణ సోదర సోదరీమణులారా... ప్రగాఢ వినయం, గౌరవభావంతో నేనీ రోజు తెలంగాణ నూతన గవర్నర్‌గా మీ ముందు నిల్చున్నా. నా మాతృభూమి త్రిపుర నుంచి గొప్ప సాంస్కృతిక వారసత్వ స్ఫూర్తిని తీసుకొచ్చా. విభిన్న సంస్కృతులు, సుసంపన్న వారసత్వం, అసమాన అందాలకు ప్రసిద్ధిగాంచిన తెలంగాణకు సేవ చేసే భాగ్యం లభించడం నా అదృష్టం. రాష్ట్ర ప్రగతికి, శ్రేయస్సుకు నిరంతరం సహకారం అందిస్తానని భరోసా ఇస్తున్నా. జై తెలంగాణ! జై హింద్!" అని గవర్నర్ ముగించారు.



## నార్సింగిలో చిన్నారిపై హత్యాచారం.. దోషికి మరణదండన

హైదరాబాద్: నగరంలోని నార్సింగిలో నాలుగున్నరేళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో దోషికి హైకోర్టు మరణ దండన విధించింది. 2018లో నార్సింగిలో చిన్నారిపై సెంట్రింగ్ కార్మికుడు దినేశ్ కుమార్ కిరాతకానికి ఒడిగట్టిన ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేపింది. ఈ కేసులో నిందితుడికి రంగారెడ్డి కోర్టు 2021లో ఉరిశిక్ష విధించగా.. ఆ తీర్పును అతడు హైకోర్టులో సవాల్ చేశాడు. అతడి పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. కింది కోర్టు ఇచ్చిన తీర్పు సరైందేనని సమర్థించింది.



## నామమాత్రంగా మాఫీ..

**రుణమాఫీ కాని వారు వివరాలు తెలియజేయండి**

**మీ తరఫున పోరాడతాం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హెల్ప్‌లైన్ సెంటర్**

హైదరాబాద్, జూలై 31: ఏ గ్రామంలో ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశారు? రైతుల వారీగా విడుదల చేసిన నిధులెన్ని? మొదటి, రెండో దశల్లో రుణమాఫీ పొందిన రైతుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏక కాలంలో రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు దశలవారీగా అంటూ మాట మార్చిందని, అది కూడా నామమాత్రంగానే అమలు చేస్తోందని ఆరోపించారు. పలు నిబంధనలతో 70శాతం మంది రైతులకు అతీగతీ లేకుండా పోయిందన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు

- మిగతా 2వ పేజీలో

# సబితక్క.. నాకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు

**'తమ్ముడూ' అంటూనే**

**ఆమె మోసం చేశారని సీఎం వ్యాఖ్య**

**ఆమె పార్టీ మారి నాకు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేశారు: భట్టి**

**సీఎం వ్యాఖ్యలపై భారాస సభ్యుల అభ్యంతరం**

**క్షమాపణకు పట్టు**

**ఇరుపక్షాల వాదోపవాదాలతో శాసనసభలో గందరగోళం**

**నిరసనల మధ్యే ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం**

హైదరాబాద్: అరుపులు.. కేకలు.. గందరగోళ పరిస్థితుల మధ్య ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ బుధవారం ఆమోదం తెలిపింది. తమ సభ్యురాలిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ భారాస సభ్యులంతా ఆందోళనకు దిగడంతో మధ్యాహ్నం ఒకటిన్నరకు వాయిదా పడ్డ సభ మూడున్నర గంటలకు తిరిగి ప్రారంభమైనా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో నిరసనల మధ్యే తదుపరి చర్చ, సమాధానం లేకుండా ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందింది. బుధవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై ప్రతిపక్ష భారాస తరఫున కేటీఆర్ మాట్లాడారు. ఈ సమయంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య పలు దఫాలు వాదోపవాదాలు జరిగాయి. కేటీఆర్ మాట్లాడుతుండగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని 'వెనక ఉన్న అక్కల మాట వింటే మీ పరిస్థితి జూబ్లీ బస్టాండే' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో భారాస సభ్యులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ సభ్యులు కూడా గట్టిగా మాట్లాడారు. తనను లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, కాంగ్రెస్‌లోకి వస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థానానికి చేరుకుంటారని చెప్పానని సబితా ఇంద్రారెడ్డి పేర్కొనగా.. మీ పేరును ముఖ్యమంత్రి ప్రస్తావించలేదని మంత్రి సీతక్క సమాధానమిచ్చారు. వాదోపవాదాలు తీవ్రస్థాయికి చేరడంతో



సీఎం మళ్లీ జోక్యం చేసుకొని.. 'మా మధ్య జరిగిన చర్చను సబితా ఇంద్రారెడ్డి బయటపెట్టారు. ఆమె చెప్పింది వాస్తవమే. ఎంపీగా పోటీకి దిగాలని నన్ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన ఆమె.. ఆ తర్వాత భారాసలోకి వెళ్లి వ్యతిరేకంగా పనిచేశారు. ఆ ఉద్దేశంతోనే నమ్మొద్దని అన్నాను. గవర్నర్‌కు ఆహ్వానం పలకడానికి వెళ్లాల్సి ఉంది. ఈ అంశంపై తర్వాత చర్చకు సిద్ధమే' అని అన్నారు. 'తమ్ముడూ' అంటూనే సబితా ఇంద్రారెడ్డి తనను మోసం చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తానేం మోసం చేశానని, కాంగ్రెస్‌లోకి వస్తే భవిష్యత్తు ఉంటుందని చెప్పానని, తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని సబిత ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క జోక్యం చేసుకుంటూ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారి తనకు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేశారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, సబితపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సిందేనని

- మిగతా 2వ పేజీలో



## 'నన్ను ఎందుకు టార్గెట్ చేశారు'

**అసెంబ్లీలో సబిత కంటతడి..**

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధం కంటిన్యూ అవుతూనే ఉంది. సభ ప్రారంభం కాగానే.. ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. అది కాస్త ఎక్కడెక్కడికో పోయింది. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులుగా సుమారు గంటకుపైగానే సభ నడవగా ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది. సభలో పార్టీ మార్పులపై వాడి వేడిగా చర్చ నడుస్తుండగా పెద్ద రచ్చే అయ్యింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. సబితా ఇంద్రారెడ్డి టార్గెట్‌గా ఇవాళ అరగంటపాటు శాసనసభ సమావేశాలు జరగడం గమనార్హం. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు.

**సబిత ఏమన్నారు..?**

'అక్కడ ఉన్న వారు (కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చూపిస్తూ..) ఏ పార్టీ నుంచి ఏ పార్టీలో చేరారో చర్చిద్దాం. నన్ను ఎందుకు టార్గెట్ చేశారు..?. నేను ఏం మోసం చేశాను..? ఎవరిని ముంచాను..?.

- మిగతా 2వ పేజీలో



## దిల్లీలో భారీ వర్షాలు..

**రెడ్ అలర్ట్ జారీ.. 10 విమానాలు దారి మళ్లింపు**

దిల్లీ: దేశ రాజధాని నగరంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. సెంట్రల్ దిల్లీలోని ప్రగతి మైదాన్ అబ్జర్వేటరీలో కేవలం ఒక గంట వ్యవధిలోనే 112.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పలుచోట్ల నడుములోతు నీరు నిలిచిపోయింది. దీంతో అనేక చోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా దిల్లీకి రావాల్సిన పలు విమానాల దారి మళ్లించినట్లు సమాచారం. రోడ్లపైకి మోకాళ్లోతు నీళ్లు రాడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు, రావూస్ అకాడమీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతికి నిరసనగా ఓల్డ్ రాజిందర్‌నగర్‌లో సివిల్స్ అభ్యర్థులు వర్షంలోనూ ఆందోళన కొనసాగిస్తున్నారు.

ఇటీవల ముగ్గురు సివిల్స్ అభ్యర్థులు మరణించిన రాజేంద్రనగర్ ప్రాంతం మరోసారి వరద నీటితో మునిగిపోయింది. ఆ ప్రాంతంలోనే అనేక కోచింగ్ సెంటర్లలోకి నీరు వచ్చిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో స్థానిక ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్ క్షేత్రస్థాయిలో పర్యటించారు.

## వరద భయం ఒకరిని వెంటాడింది.. మరొకరిని కాపాడింది



వరద భయంతో ప్రాణాలు కాపాడుకునేందుకు వెళ్లి ఓ కుటుంబం కొండచరియల కింద నలిగిపోగా.. అదే భయం ఓ కుటుంబం నిండు ప్రాణాలు కాపాడింది. కేరళలోని వయనాడ్ ప్రకృతి విపత్తులో వెలుగు చూస్తున్న ఇలాంటి మానవీయ ఘటనలు పలువురి మనసుల్ని మెలిపెడుతున్నాయి.

**బంధువుల ఇంటికెళ్లి..**

వయనాడ్ జిల్లాలోని చూరాల్‌మలలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలొచ్చే అవకాశం ఉందని ఈ ప్రాంతంలోని ఓ కుటుంబం భయపడింది. విపత్తు నుంచి తప్పించుకునేందుకు సోమవారం మండక్కై సమీపంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లింది. కానీ మృత్యువు వీరిని వదల్లేదు. కొండచరియల రూపంలో బలితీసుకుంది. మండక్కై వద్ద మంగళవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఈ కుటుంబంలోని మొత్తం 11 మంది చిక్కుకుపోయారు. వీరిలో రెండేళ్ల చిన్నారి సహా ముగ్గురి మృతదేహాలను సహాయక

- మిగతా 2వ పేజీలో

## మంత్రులు సభలో చెప్పిన మాటలు తప్పా..? బడ్జెట్‌లో ఉన్న లెక్కలు తప్పా?

**భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

హైదరాబాద్: తెలంగాణ చీకట్లతో నిండిపోతుందని పదేళ్ల క్రితం కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ వారికి పాలించే సత్తా ఉందా అని ఉమ్మడి రాష్ట్రంలో చాలా మంది అన్నారని గుర్తుచేశారు. మరోవైపు పదేళ్లలో రాష్ట్ర సంపద భారీగా పెరిగిందని గతంలో భట్టి విక్రమార్క చెప్పారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక మాట మారుస్తున్నారని విమర్శించారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.

"గతంలో విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందని పలువురు అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావు, ఉన్న పెట్టుబడులు పోతాయని భయపెట్టారు. శాంతి భద్రతల సమస్య ఉంటుందని చెప్పారు. తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ వారికి



పరిపాలన సామర్థ్యం ఉందా అని ఎద్దేవా చేశారు. మరోవైపు రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉత్పత్తులు, సంపద పెరిగిందని భట్టి విక్రమార్క సభలో చెప్పారు. తెలంగాణ.. దేశానికి ఎకనామిక్ ఇంజిన్ అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర పురోగతిపై వాస్తవాలు చెప్పినందుకు మంత్రులను అభినందిస్తున్నా.

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 1 ఆగస్టు 2024




# నామమాత్రంగా మాఫీ..

- మొదటిపేజీ తరువాయి

కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని బుధవారం కిషన్‌రెడ్డి ప్రారంభించారు. రుణమాఫీ జాబితాలో లేని రైతులు, కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి కారణంగా నష్టపోతున్న అన్నదాతలు 88861 00097 నంబర్‌కు ఫోన్ చేసి తమ వివరాలు అందజేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

రైతు భరోసాతోపాటు పంటలకు రూ.500 బోనస్ కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ గ్రామాల్లో రచ్చబండ నిర్వహించాలని పిలుపునిచ్చారు. తమకు రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలంటూ సీఎం రేవంత్‌కు రైతులు లేఖ లు రాయాలని కోరారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి.. వారికి న్యాయం జరిగేలా పార్టీ పోరాడుతుందని కిషన్‌రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా వేలాది మంది రైతులను బ్యాంకులు డీఫాల్టర్ల జాబితాలో చేర్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. "అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.

కానీ, ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ధరణితో నష్టపోయిన రైతుల సమస్యలు పరిష్కరిస్తామని గొప్పలు చెప్పారు. మాటలు కోటలు దాటాయి కానీ.. చేతలు మాత్రం సెక్రటేరియట్ దాటడం లేదు" అని ఆరోపించారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజమని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి, పీఆర్సీ, ఏమైంది? బెల్ట్‌షాపులు ఎందుకు రద్దు చేయడం లేదు? జాబ్ క్యాలెండర్ ఏది? అని సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గత బడ్జెట్ కంటే రూ.10వేల కోట్లు తగ్గించారని, విద్యా రంగానికి 7.60శాతం నిధులే కేటాయించారని విమర్శించారు. కాగా, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ విమర్శించారు.

# మంత్రులు సభలో చెప్పిన మాటలు తప్పా..? బడ్జెట్‌లో ఉన్న లెక్కలు తప్పా?

- మొదటిపేజీ తరువాయి

ప్రజల కోసం ప్రభుత్వం నిర్మాణాత్మకంగా తీసుకునే అంశాలకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. స్కిల్ వర్సిటీని తప్పకుండా స్వాగతిస్తాం. రాష్ట్రం క్యాన్సర్, ఎయిడ్స్ రోగిలాగా దివాలా తీసిందన్న మాటలు సరికావు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మాకు రెవెన్యూ మిగులుతో అప్పగిస్తే అప్పులకుప్పగా మార్చామని విమర్శిస్తున్నారు. 2014లో తెలంగాణ రెవెన్యూ మిగులు రూ.369 కోట్లు. 2022–23లో రెవెన్యూ మిగులు రూ.5,944 కోట్లు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో రెవెన్యూ మిగులు రూ.209 కోట్లు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.369 కోట్ల మిగులుతో మాకు రాష్ట్రాన్ని అప్పగించింది. జీతాలు ఇచ్చేందుకు అప్పులు తెస్తున్నామని ఆర్థికమంత్రి చెబుతున్నారు. బడ్జెట్‌లో మాత్రం రెవెన్యూ మిగులు ఉందని పేర్కొంటున్నారు. మంత్రులు సభలో చెప్పిన మాటలు తప్పా.. బడ్జెట్‌లో ఉన్న లెక్కలు తప్పా స్పష్టం చేయాలి" అని కేటీఆర్ తెలిపారు.

### రేవంత్‌రెడ్డి నాకు మంచి మిత్రుడు.. 18 ఏళ్ల నుంచి తెలుసు: కేటీఆర్

హైదరాబాద్: అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏకవచనంతో కేటీఆర్ పిలవడంపై అధికార పక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తన మాటలను వెనక్కి తీసుకుంటున్నట్లు కేటీఆర్ వెల్లడించారు. "రేవంత్ రెడ్డి నాకు 18 ఏళ్ల నుంచే తెలుసు. ఆయన నాకు మంచి మిత్రుడు. అయితే.. గత పదేళ్ల నుంచి మాకు, ఆయనకు చెడింది. ఆయన అదృష్టవంతుడు.. చిన్న వయసులోనే సీఎం అయ్యారు. సీఎంను ఏకవచనంతో పిలిచినందుకు ఎవరైనా బాధపడి ఉంటే నా మాటలను వెనక్కి తీసుకుంటున్నాను" అని కేటీఆర్ అన్నారు.

# 'నన్ను ఎందుకు టార్గెట్ చేశారు'

- మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రమ్మని ఆహ్వానించింది నేనే. లా అండ్ ఆర్డర్ సరిగ్గా లేదని మాట్లాడితే, నన్ను టార్గెట్ చేశారు' అని సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు. ఇలా ఒకట్రెండు విషయాలే చాలానే మాట్లాడారు మాజీ మంత్రి. ఈ క్రమంలోనే స్పీకర్ కలుగజేసుకుని సభా నాయకుడిని అగౌరవ పరుస్తున్నారని సబితకు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సబితా అనుభవించిన పదవులు మొత్తం అన్నీ ప్రస్తావించారు. ఈ క్రమంలో ఎమోషనల్‌కు లోనైన సబిత.. కంటతడి పెట్టేశారు!

### సబితా.. సబబేనా..!?



'2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్‌ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు. ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసేందుకు సబిత పార్టీ పదవి వెళ్లారు. పార్టీలు మారి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది గాక ఇప్పుడు ఏదో మాట్లాడుతున్నారు. అసలు సబిత ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావడం లేదు' అని భట్టీ ప్రశ్నలు, అంతకుమించి విమర్శల వర్షం కురిపించారు.

### ఇదేందక్కా..!

భట్టీ మాట్లాడిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సబితా ఇంద్రారెడ్డిని సబితక్కా అని సంబోదిస్తూనే ప్రశ్నల వర్షం కురిపించారు. 'ప్రజా జీవితంలో ఉన్నప్పుడు చర్చ ఉంటుంది. వ్యక్తిగతంగా జరిగిన చర్చను సబితక్క సభలో పెట్టారు. నువ్వు కాంగ్రెస్‌లోకి వస్తే ముఖ్యమంత్రిని అవుతానని సబితక్క నాకు చెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి పోటీ చేయమని నాకు సబితక్క చెప్పి ఆమె మాత్రం టీఆర్‌ఎస్ పార్టీలోకి వెళ్ళారు. నన్ను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాలని నేను చెప్పాను. నేను చెప్పే మాట నిజమా..? కాదా..? అని సబితక్క గుండెపై చేయి వేసుకొని చెప్పాలి' అని రేవంత్ గట్టిగానే మాట్లాడారు. ప్రసంగం ముగించిన రేవంత్.. కొత్త గవర్నర్‌ను రిసీవ్ చేసుకొని తిరిగొచ్చి మిగిలిన విషయాలు, మిగిలిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెబుతానని బయటికెళ్లారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. 'కేటీఆర్ గారు రెచ్చగొట్టడమే మన పనా..?' అంటూ కోపంగా స్పీకర్ మాట్లాడారు.

# సబితక్క.. నాకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు

- మొదటిపేజీ తరువాయి

భారాస సభ్యులు పట్టుబట్టారు. సభ్యుల్ని రెచ్చగొట్టవద్దని, తర్వాత సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడే అవకాశం ఇస్తానని కేటీఆర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చెప్పారు. అయినా గొడవ సద్దుమణగకపోవడం.. ఇరువైపులా వాదోపవాదాలు తీవ్రం కావడంతో సభను స్పీకర్ వాయిదా వేశారు.

### మాట్లాడే అవకాశం ఇవ్వాలని భారాస నిరసన

మధ్యాహ్నం సభ ప్రారంభం కాగానే భారాస సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. ఆయన అనుమతించకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ సూచన మేరకు భాజపాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడటం మొదలుపెట్టగానే భారాస సభ్యులంతా లేచి తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడిన తర్వాత మైక్ ఇస్తానని స్పీకర్ చెప్పడంతో భారాస సభ్యులు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లారు. ముందుజాగ్రత్త చర్యగా పెద్దసంఖ్యలో మార్షల్స్‌ను సభలోకి పిలిపించారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో భారాస సభ్యులు పెద్దగా కేకలు పెట్టడంతో కొద్దిసేపు సభలో ఏం జరుగుతుందో అర్థం కాలేదు. మజ్లిస్ సభ్యుడు అక్బరుద్దీన్ జోక్యం చేసుకుని మాట్లాడుతూ.. సబితా ఇంద్రారెడ్డి పేరు ప్రస్తావించినందువల్ల ఆమెకు మాట్లాడే హక్కు ఉంటుందని, ఆమెకు మైక్ ఇవ్వడం సమంజసమని అన్నారు. అయినా భారాస సభ్యులు ఆందోళన కొనసాగించడంపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌ను ఉద్దేశించి.. 'మీలా నేను మాట్లాడలేను. దయచేసి కూర్చోండి' అని సూచించారు. మంత్రి శ్రీధర్‌బాబు కల్పించుకొని.. సభలో ఎవరి పేరునూ సీఎం ప్రస్తావించలేదని, జవాబు చెప్పే అవకాశం ఇస్తారు కాబట్టి అంతా కూర్చోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా సభ్యులు స్పీకర్ పోడియం ఎదుట బైఠాయించారు. వారిని ఓ భారాస సభ్యుడు ఫొటో తీయడంతో.. గత ప్రభుత్వ హయాంలో తాము పోడియం వద్ద బైఠాయించినా, ప్లకార్డులు పట్టుకున్నా తప్పు అన్నారని, ఇప్పుడు ఫొటోలు కూడా తీస్తున్నారని మంత్రి సీతక్క అభ్యంతరం తెలిపారు. భారాస సభ్యులు నినాదాల మధ్యే భట్టి బడ్జెట్ ప్రసంగాన్ని కొనసాగించారు. భట్టి మాట్లాడుతుండగానే రేవంత్‌రెడ్డి సభలోకి రావడంతో భారాస సభ్యులు నినాదాల జోరు పెంచారు. భారాస సభ్యుల నినాదాల మధ్యే భట్టి ద్రవ్య వినియమ బిల్లును ప్రవేశపెట్టారు. దీన్ని ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించి సభను.. గురువారం ఉదయం 10 గంటల వరకు వాయిదా వేశారు.



### వారిని నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవాల్సిందే: రేవంత్‌రెడ్డి

కేటీఆర్ తరచూ ప్రభుత్వంతో కలిసివస్తామని.. సహకరిస్తామని చెబుతున్నారు. ప్రతిపక్ష నాయకుడు సభకే రావడం లేదు. ఇక కలిసి వస్తామంటే నమ్మేదెలా? మీ వెనకున్న అక్కల్ని నమ్ముకుంటే మీరు జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవాల్సిందే. మా ఇద్దరి మధ్య జరిగిన కొన్ని వ్యక్తిగత అంశాలను సబితక్క సభలో చెప్పినందువల్ల నేనూ అసలు ఏం జరిగిందన్నది చెప్పక తప్పదు. 2018లో కొడంగల్ నుంచి నేను పోటీ చేసి ఓడిపోయాను. 2019లో మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయాలని, అండగా ఉంటానని, గెలిపించే బాధ్యత తీసుకుంటానని సబితక్క నాకు హామీ ఇచ్చారు. టికెట్ రాగానే అప్పటి తెరాసలోచేరి మంత్రి పదవి దక్కించుకున్నారు. 'తమ్ముడూ' అంటూ ఆమె నన్ను మోసం చేశారు.

### మీ స్వార్థం కోసం సీఎల్పీ లేకుండా చేశారు?: భట్టి

2004కు ముందు సబితా ఇంద్రారెడ్డి వేరే పార్టీలో ఉంటే.. కాంగ్రెస్ టికెట్ ఇచ్చి మంత్రిని చేసింది. ఏకంగా పదేళ్లపాటు కీలక మంత్రి పదవులు ఇచ్చాం. పార్టీ నన్ను సీఎల్పీ నేతను చేసింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ దళితుడిని సీఎల్పీ నేతగా నియమించలేదు. పార్టీ మారతారని తెలిసి అందరం సబితాను బతిమిలాడాం. అయినా స్వార్థం కోసం పార్టీ మారి.. నాకు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేశారు. ఇదంతా తెలిసి ఏ ముఖం పెట్టుకొని సభా నాయకుడిని అంటారు? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది మీరు.



బాధపడాల్సింది మేం కదా. ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని సబితతోనే గవర్నర్‌కు ఫిర్యాదు చేయించారు. మీరు పార్టీ మారి.. మీరే ఫిర్యాదు చేశారు.

### చర్చ లేకుండానే మండలిలో ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం

శాసనమండలిలో ఎలాంటి చర్చ లేకుండానే ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందింది. బిల్లు ప్రవేశపెట్టడం.. ఆమోదం పొందడం.. సభ గురువారానికి వాయిదా పడటం అన్నీ కొద్ది క్షణాల వ్యవధిలోనే జరిగిపోయాయి. బుధవారం ఉదయం సభ ప్రారంభం అయ్యాక తొలుత 'ప్రత్యేక అంశం'పై పలువురు సభ్యులు మాట్లాడారు. 11 గంటలకు వాయిదాపడ్డ మండలి ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైంది. అప్పుడు సభలో స్వల్ప సంఖ్యలోనే సభ్యులు ఉన్నారు. శాసనసభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని.. ఈ విషయంపై మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలంటూ భారాస సభ్యురాలు వాణీదేవి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. భారాస పక్షనేత మధుసూదనాచారి కూడా లేచి మాట్లాడేందుకు అనుమతివ్వాలని కోరారు. అది శాసనసభలో జరిగిన విషయమని.. ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. సాయంత్రం 4.10 గంటలకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుకు మండలి ఆమోదం తెలిపినట్లు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటిస్తూనే సభను వాయిదా వేశారు. అదే సమయంలో భారాస సభ్యులు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదంటూ సభ నుంచి వాకౌట్ చేశారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు 13,412 కోట్లు

## రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



న్యూఢిల్లీ, జూలై 31: దేశంలోని మహిళలు, చిన్నారుల భద్రత కోసం వివిధ పథకాలు, కార్యక్రమాల కింద రూ.13,412 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బుధవారం రాజ్యసభలో ఒక ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం కోసం రూ.3375 కోట్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ కోసం రూ.531.24 కోట్లు, స్కీం ఫర్ మోడర్నైజేషన్ ఆఫ్ ఫోరెన్సిక్‌కు రూ.280 కోట్లు, జైళ్ల ఆధునికీకరణకు రూ.950 కోట్లు, రాష్ట్ర సైన్స్ ఫోరెన్సిక్ లేబొరేటరీల పటిష్టత కోసం రూ.106.75 కోట్లు, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,

ఫోరెన్సిక్ డేటా సెంటర్ తోపాటు 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీకరణకు రూ.354.25 కోట్లు, సేఫ్ సిటీ ప్రాజెక్ట్ కోసం రూ.2840 కోట్లు, శిక్షణ, సామర్థ్యం పెంపు కోసం రూ.76.5 కోట్లు, జైళ్లలోని ఖైదీల కోసం రూ.60 కోట్లు, మానవ అక్రమ రవాణా నిరోధక (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్) యూనిట్‌కు రూ.113.76 కోట్లు, మహిళా హెల్ప్ డెస్కుల కు రూ.164.2 కోట్లు, చండీగఢ్‌లో డీఎన్ఏ ల్యాబ్ ఏర్పాటుకు రూ.42.84 కోట్లు, మహిళలు, చిన్నారులపై సైబర్ నేరాల నియంత్రణకు రూ.224.76 కోటు ఖర్చు చేస్తున్నట్టు సంజయ్ వివరించారు. కాగా, అన్ని రకాల సైబర్ నేరాలను సమన్వయంతో, సమగ్రంగా ఎదుర్కొనేందుకు కేంద్ర హోంశాఖ 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్'(ఐ4సీ)ని ఏర్పాటు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు. రాజ్యసభలో మరో సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు చేసే అవకాశం లేకపోలేదు: సీఎం

హైదరాబాద్: కొందరు ఎమ్మెల్యేల శాసనసభ సభ్యత్వాలు రద్దు చేసే అవకాశం లేకపోలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్‌ల శాసనసభ సభ్యత్వాలు రద్దు చేయలేదా? అని ప్రశ్నించారు. "గతంలో కొన్ని సంప్రదాయాలు నెలకొల్పారు. నన్ను ఏ రోజూ అసెంబ్లీలో కూర్చోనివ్వలేదు. నా దగ్గరకు 10మంది భారాస ఎమ్మెల్యేలు వచ్చి కలిసి వెళ్లారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ శాసనసభ గురువారానికి వాయిదా పడిన తర్వాత రేవంత్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడారు.

"సబితా ఇంద్రారెడ్డి మోసం అనే పదానికి భట్టి విక్రమార్క స్పష్టంగా సభలో చెప్పారు. సునితా లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారానికి వెళ్తే నాపై రెండు కేసులు పెట్టారు. భారాసలోకి వెళ్లిన సునీతా లక్ష్మారెడ్డి నాపై ఉన్న కేసులు కూడా తీయించలేదు. నేను సబితా ఇంద్రారెడ్డి పేరు ఎక్కడా తీయలేదు. ఆమెను సొంత అక్కలా భావించా. నన్ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి.. ఆమె భారాసలోకి వెళ్లారు. మల్కాజిగిరి ఎంపీ టికెట్ తీసుకో నేను పనిచేస్తా అని చెప్పి.. టికెట్ రాగానే సబిత భారాసలోకి వెళ్లారు. జగదీశ్‌రెడ్డి గంటా 10 నిమిషాలు మాట్లాడారు. కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలు మొత్తం 6గంటలు మాట్లాడారు. సబితకు మాట్లాడే అవకాశం ఇచ్చాం. ఆమె వ్యక్తిగత ప్రస్తావన తెస్తే.. మిగిలినది నేను చెప్పా. కేసీఆర్, హరీశ్‌రావు సభకు ఎందుకు దుమ్మా కొట్టారు. సబితా ఇంద్రారెడ్డి ఆవేదన చూసైనా కేసీఆర్, హరీశ్‌రావు అండగా నిలవాలి. సభలో గందరగోళం చేసేందుకే కేటీఆర్ సభకు వస్తున్నారు.

# వరద భయం ఒకరిని వెంటాడింది.. మరొకరిని కాపాడింది

- మొదటిపేజీ తరువాయి

సిబ్బంది శిథిలాల కింద నుంచి వెలికి తీశారు. మిగతా 8 మంది ఎక్కడున్నారో ఇంకా ఆచూకీ తెలియరాలేదని అధికారులు వెల్లడించారు.

### కుటుంబాన్ని కాపాడిన ఆమె ఆందోళన..

మండక్కై గ్రామానికి చెందిన మహమ్మద్ అలీస్ కుటుంబం త్రుటిలో ఈ పెను విపత్తు నుంచి బయటపడింది. వర్షాల కారణంగా విపత్తును ముందే ఊహించిన అలీస్ భార్య షకీరా అక్కడి నుంచి వెళ్లిపోదామని పట్టుబట్టింది. తొలుత కుటుంబ సభ్యులెవరూ ఆమె మాటలు పట్టించుకోలేదు. కానీ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో సోమవారం రాత్రి 16 కిలోమీటర్ల దూరంలోని మెప్పడికి వెళ్లి అక్కడ ఓ సురక్షిత ప్రాంతంలో తలదాచుకున్నారు. వారు వెళ్లిన కొన్ని గంటల తర్వాత మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఒక్క అలీస్ నివాసం మినహా వీరి చుట్టుపక్కల ఉన్న అన్ని ఇళ్లూ కూలిపోయాయి.

### వందల మందిని కాపాడుతున్న బెయిలీ వంతెనలు

భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించడంతో కేరళలోని వయనాడ్ అతలాకుతలమైంది. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల నుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృందాలు తాత్కాలిక వంతెనలను నిర్మించారు. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు



వీలులేని ప్రాంతాల నుంచి వీటి ద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన వీటిని బెయిలీ వంతెనలని పిలుస్తారు. వయనాడ్‌లోని ప్రభావిత ప్రాంతాలకు ఈ పోర్టబుల్ వంతెన నిర్మాణానికి కావాల్సిన పరికరాలను దిల్లీ, బెంగళూరు నుంచి తెప్పించారు. ఆర్మీ బృందం వంతెనల నిర్మాణం చేపట్టిందని కేరళ మంత్రి కె.రాజన్ మీడియాకు వెల్లడించారు. కొండచరియలు విరిగిపడటంతో రోడ్డు మార్గాలు ధ్వంసమైన ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజల్ని తరలించేందుకు ఈ వంతెనలను వాడిన దృశ్యాలను సైన్యం షేర్ చేసింది.

### బెయిలీ వంతెనలంటే..

రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటీషర్లు ఈ బెలీ వంతెనలను అభివృద్ధి చేశారు. వీటిలో ఉపయోగించే పరికరాలను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి సులభంగా తరలించవచ్చు. వాటిని ఉపయోగించడానికి ప్రత్యేక టూల్స్ అవసరం ఉండదు. ప్రకృతి విపత్తు సమయంలో తాత్కాలిక నడక మార్గాలుగా ఉపయోగిస్తున్నారు. యుద్ధం సమయంలో ఈ వంతెనలను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించిన బ్రిటిష్ వార్ ఆఫీస్‌లోని సివిల్ సర్వెంట్ డొనాల్డ్ బెయిలీ పేరు మీదుగా వాటిని అలా పిలుస్తున్నారు. అప్పుడు నిర్మించిన ఈ వంతెనలు ట్యాంకుల బరువును కూడా మోయగలిగాయి. 'అవి లేకపోతే మనం యుద్ధం గెలిచేవాళ్లం కాదు' అని అప్పటి బ్రిటన్ ఫీల్డ్ మార్షల్ విస్కౌంట్ బెర్నార్డ్ మోంట్‌గొమెరీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ ఒక్కమాట చాలు విపత్తుల వేళ ఇవి చేసే మేలు ఏంటో అర్థమవుతోంది.

### భారీ విరాళాలు

వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి 167 మంది మృతి చెందిన ఘటన యావత్ దేశాన్ని కలచి వేస్తోంది. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వాలతోపాటు పలువురు ప్రముఖులు ముందుకు వస్తున్నారు. వయనాడ్ విషాదంపై అదానీ గ్రూప్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు గౌతమ్ అదానీ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ.5 కోట్ల విరాళం ప్రకటించారు. ఆర్పీ గ్రూప్ రవి పిళ్లై, లులు గ్రూప్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ ఎం.ఎ.యూసఫ్ అలీ, కళ్యాణ్ జువెలర్స్ ఛైర్మన్, ఎండీ టి.ఎస్.కళ్యాణరామన్ రూ.5కోట్ల చొప్పున విరాళాన్ని సీఎం సహాయనిధికి అందిస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు మలయాళ చిత్ర పరిశ్రమ వయనాడ్ ఘటనపై విచారం వ్యక్తం చేసింది. కొన్ని రోజులపాటు సినిమా ఫంక్షన్లు, కార్యక్రమాలను నిలిపివేస్తున్నట్లు పలు చిత్ర బృందాలు ప్రకటించాయి.

# నూతన క్రిమినల్ చట్టాలతో మీడియా స్వేచ్ఛకు ఆపద

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది షామ్స్ ఖ్వాజా



సికింద్రాబాద్, జూలై 31 (వాయిస్ టుడే ప్రతినిధి): నూతన క్రిమినల్ చట్టాలతో మీడియా స్వేచ్ఛకు ఆపద తలెత్తిందని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది షామ్స్ ఖ్వాజా అన్నారు. కొత్త క్రిమినల్ చట్టాల్లో కొన్ని సెక్షన్లు వ్యాఖ్యానానికి విస్తృత పరిధి అనుమతిస్తూ పాత్రికేయ స్వేచ్ఛను ప్రమాదంలో పడేశాయని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఖ్వాజా హాజరై అతిథి ఉపన్యాసం వెలువరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని కొన్ని చట్టాలు జర్నలిస్టులు నివేదించిన వాస్తవాలతో పోలిస్తే అధికారిక అవగాహనకు ఎక్కువ విలువనిస్తాయని చెప్పారు. భారత శిక్షాస్మృతి సెక్షన్ 93 ప్రకారం చిత్తశుద్ధి, ప్రజాప్రయోజనాల కోసం చేసిన కమ్యూనికేషన్ నేరం కాదని గుర్తు చేశారు. మీడియా కథనం అధికారిక వివరణకు భిన్నంగా ఉంటే నూతన చట్టాలు జర్నలిస్టులను శిక్షించగలవని అభిప్రాయపడ్డారు. బ్రిటీష్ కాలంనాటి ఉప్పు చట్టం, జలియన్ వాలాబాగ్ ఊచకోత సంఘటనలను ఉటంకిస్తూ చట్టం. సహేతుకమైన చర్యలను చట్టవిరుద్ధం చేయగలదని వివరించారు. బీఎన్ఎస్ ఏడవ అధ్యాయం సెక్షన్ 145లో కూడా రాజ్యానికి వ్యతిరేకంగా యుద్ధం గురించిన నిబంధనలు అటువంటి గతిశీలతను కలిగి ఉన్నాయని చెప్పారు. జర్నలిస్టులు తమ వృత్తిపరమైన విధులను అనుమతించే మేరకు చట్టాన్ని గౌరవించాలని, దానికి కట్టుబడి ఉండాలని సూచించారు. న్యాయస్థానాలు కూడా పాత్రికేయ స్వేచ్ఛను సాధారణంగా పౌరులకు వర్తించే దానికంటే విస్తృత పరిధిని ఆపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ రామస్వామి, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కత్తిరెడ్డి ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి



అంబర్ పేట: జూలై 31బీ( వాయిస్ టూ డే): తప్పుడు పత్రాలను సృష్టించి అక్రమంగా డబ్బులు తీసుకున్న కత్తిరెడ్డి ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులపై, నోటరీ స్థలానికి రెండు కోట్ల 75 లక్షల పైచిలుకు నష్టపరిహారము చెల్లించిన జిహెచ్ఎంసి సర్కిల్ -16 అధికారులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని అంబర్‌పేట్‌కు చెందిన కత్తిరెడ్డి లక్ష్మారెడ్డి పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై బుధవారం ఆయన అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం కత్తిరెడ్డి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి కత్తిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పెద్దనాన్న కత్తిరెడ్డి రామ్ రెడ్డికి అంబర్ పేట్ ఇరానీ హొటల్ సమీపంలో వంశపారపర్యంగా వచ్చిన 232 చదరపు గజాల ఇల్లు ( ఇంటి నెంబర్ 2-2-90/35/1 టూ 4)ఉందని తెలిపారు. ఈ ఇంట్లో తనకు కూడా భాగస్వామ్యం ఉందని ఆయన పేర్కొన్నారు.అయితే అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండడంతో జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు వెడల్పులో భాగంగా తమ ఇంటిని కూల్చివేసి స్థలాన్ని తీసుకొని దాని తాలూకు నష్టపరిహారాన్ని చెల్లించారని తెలిపారు. అయితే తన వదిన అయినా ఎల్లారెడ్డి భార్య కత్తిరెడ్డి సులోచన, కుమారులు కత్తి రెడ్డి నరసింహారెడ్డి, కత్తిరెడ్డి రూపేందర్ రెడ్డిలు జిహెచ్ఎంసి కి తప్పుడు పత్రాలను సమర్పించారని ఆయన ఆరోపించారు. తన సోదరుడు కత్తిరెడ్డి ఎల్లారెడ్డి 1995లో చనిపోతే, ఆయన భార్య సులోచన కుమారులు 1997 ఎల్లారెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేసి ఇంటికి సంబంధించిన నోటరీని అక్రమంగా చేయించారని ఆయన పేర్కొన్నారు. ఈ తప్పుడు పత్రాలను వారు జిహెచ్ఎంసి కి సమర్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ తప్పుడు పత్రాలపై జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి విచారణ జరపకుండా నోటరీ అయిన ఇంటికి సంబంధించి నష్టపరిహారం కింద కత్తి రెడ్డి సులోచన ఆమె కుమారులకు 2 కోట్ల 75 లక్షల 63 వేల 628 రూపాయలను చెల్లించారని ఆయన మండిపడ్డారు. ఆ ఇంటిలో తనకు వాటా ఉన్నప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నోటరీ పత్రాలపై నష్టపరిహారాన్ని ఎలా చెల్లించారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తాను జిహెచ్ఎంసి కమిషనర్,జోనల్ కమిషనర్,డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, నగర పోలీస్ కమిషనర్,ఈస్ట్ జోన్ డిసిపి, అంబర్ పేట సిఐకి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తప్పుడు పత్రాలను సృష్టించి రాష్ట్రపరిహారం తీసుకున్న కత్తిరెడ్డి సులోచన, ఆమె కుమారులపై, దీనిపై ఎలాంటి విచారణ జరపకుండా చెక్కులను జారీ చేసిన జిహెచ్ఎంసి అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ బరోడా

హిమాయత్ నగర్ : జులై 31 ( వాయిస్ టుడే) ఆర్థిక సంవత్సరం 2024-25 గాను మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ బరోడా. ఈమెరకు హిమాయత్ నగర్ లొ బ్యాంక్ ఆఫ్ బరోడాచీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ ఛాయాని మాట్లాడుతూ... 4,458 కోట్ల నికర లాభంతో 11.05 కోట్ల డిపాజిట్లతో, 9332 ప్రొవిజన్ కవరేజ్ రేషియో తో బ్యాంకు పట్టిష్టంగా ఉందని తెలిపారు.ఆస్తులపై రాబడి స్థిరంగా ఉందన్నారు. గ్లోబల్ మార్జిన్ నికర వడ్డీ 3.18గా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా 8266 బ్రాంచ్ లు,10,419 ఏటీఎం సెంటర్లతో బ్యాంకు వి రాజిల్లుతుందన్నారు. అలాగే 17 దేశాల్లో 84 బ్యాంకులతో విస్తరించామన్నారు. గ్లోబల్ డిపాజిట్స్ 8.9%,డొమెస్టిక్ డిపాజిట్స్ 5.3% ఉందని వివరించారు.ఖాతాదారులకు విస్తృతమైన సేవలు అందిస్తూ బ్యాంక్ అఫ్ బరోడా అగ్రగామిగా నిలిచిందన్నారు.



## నిరుపేదల ఆరోగ్య నిధి - సీఎం సంక్షేమ నిధి

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జులై 31(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 55 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 18 లక్షలు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబాలకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతర సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంతో ఉన్న వారికి ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకు సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీకి బాధ్యత కుటుంబం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, జనార్దన్ రెడ్డి, మంత్రిప్రగడ సత్యనారాయణ, పోతుల రాజేందర్, గుమ్మడి శ్రీనివాస్, పితాని శ్రీనివాస్, అనిల్ కావూరి, దుర్గారావు, అంకారావు, మరియు పాల్గొన్నారు.



## డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి

### కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, జులై 31(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ పరిధిలోని గూడ్స్ షెడ్ రోడ్డు లో డ్రైనేజీ వ్యవస్థ స్తంభించి ఇళ్లలోకి మురుగు నీరు చేరుతుందని సమాచారం తెలిసి కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ బుధవారం వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి, వాటర్ వర్క్స్ అధికారులను అప్రమత్తం చేసి సమస్యను పరిష్కరించారు. ఈ మేరకు సమస్యాత్మక ప్రాంతంలో అవసరం అయితే తప్ప అక్కడ నూతన మెయిన్ హోల్ ఒకటి నిర్మించాలని మూసాపేట్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పిర్జాదిగూడలో దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**పాచిపోయిన చికెన్ - కుళ్లిన కోడిగుడ్లు**

**వాసనబట్టిన కూరగాయలు..!**

**బయటపడిన దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ బాగోతం**





వాయిస్ టుడే న్యూస్, జూలై 31 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్ కలుషిత ఆహారానికి అడ్డాగా మారింది. గతంలోనూ ఈ రెస్టారెంట్‌లో పలు కేసులు నమోదు అయినా మరోసారి తన వైఖరిలో మార్పు రాలేదు. బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు రెస్టారెంట్‌లో తనిఖీలు చేపట్టగా విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. బోడుప్పల్‌కు చెందిన దత్తాత్రేయ అనే కస్టమర్‌కు మంగళవారం రాత్రి ఆహారంలో కలుషిత పదార్థాలు వచ్చినందున సిబ్బందిని నిలదీశారు. దీనికి నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో ఆయన ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మేడ్చల్ ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్ సమక్షంలో రెస్టారెంట్‌లో తనిఖీలు చేపట్టగా రెస్టారెంట్ బండారం బయటపడింది. కుళ్లిపోయిన కోడుగుడ్లు, పాచిపోయిన చికెన్, వాసనబట్టిన కూరగాలు, లేబుల్ లేని వెనిగర్, ఎక్స్‌పైరీ డేట్ కిచెన్ సామాన్లు వాటర్ బాటిళ్లు తదితర వాస్తవాలు విస్తుగొల్పుతున్నాయి. తనిఖీలు చేపట్టిన అధికారులు శాంపిల్స్‌ను ల్యాబ్ టెస్టింగ్‌కు తీసుకెళ్లారు. పరీక్షల అనంతరం దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మేడ్చల్ ఫుడ్ సేఫ్టీ ఇన్ చార్జి ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్ మీడియాతో తెలిపారు. కాగా యాజమాన్యం మాత్రం తనిఖీలు చేస్తున్న సమయంలో అక్కడ లేకుండా తప్పించుకున్నారు. మీడియాకు సమాధానం ఇవ్వడంలో దాటవేశారు.

### గతంలోనూ దర్బార్‌పై కేసులు..

పీర్జాదిగూడ మెయిన్ రోడ్డులో ఉన్న దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్‌లో గతంలోనూ పలు కేసులు ఉన్నాయి. ఆహార పదార్థాలు కలుషితంగా ఉన్నందున నిలదీసిన వారిపై దాడులు కూడా జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కలుషిత ఆహార పదార్థాలు వాడుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే రెస్టారెంట్‌ను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## బోడుప్పల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ అజయ్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, జూలై 31 బోడుప్పల్ : బోడుప్పల్ కార్పొరేషన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు కార్పొరేషన్ పరిధిలోని 24 వ డివిజన్ లో రూ.40 లక్షల నిధులతో జ్యోతి నగర్ నుండి చిలుక నగర్ వెళ్ళే మార్గంలో నూతన సీసీ రోడ్డు పనులకు డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుర్రాల రమాదేవి వెంకటేష్ యాదవ్, డీఈ చిరంజీవి, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో వివాహిత ఆత్మహత్య



ఎల్బీనగర్ 31 ( వాయిస్ టుడే) కట్టుకున్న భర్త వేధింపులు భరించలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాచారం మండలం కురుమిద్దె గ్రామానికి చెందిన రమావత్ సుజాత(21) నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గాసిరాం తండాకు చెందిన రమావత్ శివ (23) తో 2023 మే 5న వివాహం జరిగింది. హయత్ నగర్ లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సుజాత తను నివాసం ఉండే ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**బంధువుల ఆందోళన:** హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మృతురాలు సుజాత బంధువులు హయత్ నగర్ లో విజయవాడ జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. తమకు న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేశారు.

## తార్నాక లో వివాహిత అదృశ్యం



సికింద్రాబాద్, జూలై 31 (వాయిస్ టుడే ప్రతినిధి): వివాహిత అదృశ్యమైన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తార్నాక రోడ్ నెంబర్ 8లో నివాసముండే నవీన్ (27)కు సంవత్సరం క్రితం స్వాతి (21)తో వివాహమైంది. సంవత్సరం నుంచి వారు తార్నాకలోనే ఉంటుండగా, నవీన్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం 1.15 గంటలకు విధులకు వెళ్లేందుకు నవీన్ ఇంటి నుంచి బయల్దేరాడు. ఆ సమయంలో స్వాతి ఇంట్లోనే ఉంది. విధులు ముగించుకుని రాత్రి తొమ్మిది గంటలకు తిరిగి వచ్చిన నవీన్కు ఇంట్లో తన భార్య కనిపించలేదు. సన్నిహితులు, బంధువులను వాకబు చేసినప్పటికీ ఫలితం లభించలేదు. దీంతో నవీన్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యాచార ఘటన నిందితుల్ని 24 గంటల్లో పట్టుకున్న ఓయూ పోలీసులు




సికింద్రాబాద్, జూలై 31 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బస్సులో అత్యాచారం ఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, నిందితుడిని ఇరవై నాలుగు గంటల్లోగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వివరాలను ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరికృష్ణ ట్రావెల్స్కు చెందిన స్లీపర్ బస్సు (ఏఆర్01పీ7053) నిర్మల్ నుంచి పామూరుకు సోమవారం సాయంత్రం ఆరు గంటలకు డ్రైవర్లు ఈర్ల కృష్ణ బాబు (31), రామగిరి సిద్ధయ్య (32) లతో బయల్దేరిందని, అదే బస్సులో బాధితురాలు (25) తన ఎనిమిదేళ్ల కుమార్తెతో కలిసి బెర్త్ నెంబర్ 1లో బయల్దేరిందని చెప్పారు. రాత్రి పదిన్నర గంటల సమయంలో మెదక్ జిల్లా చేగుంట సమీపంలో రాత్రి భోజనం కోసం బస్సును ఆపగా, ఆ సమయంలో ప్రయాణీకులందరూ భోజనం కోసం బస్సు దిగారని అన్నారు. తిరిగి బస్సు ప్రారంభమయ్యే సమయంలో బస్సు డ్రైవర్ కృష్ణ బాధితురాలి దగ్గరకు వచ్చి బెర్త్ నెంబర్ 5, 6కు వెళ్లాలని సూచించడంతో ఒకే బెర్త్పై తన కూతురితో కలిసి పడుకోవడం ఇబ్బందిగా ఉంటుందని తనకు వేరే బెర్త్ కేటాయిస్తున్నారని భావించిన ఆమె ఆ బెర్త్కు మారిందని పేర్కొన్నారు. బస్సు ప్రయాణం తిరిగి ప్రారంభం కావడంతో ఆ బెర్త్పై ఆమె తన కూతురితో సహా పడుకుందని, బాధితురాలు నిద్రలోకి వెళ్లిన సంగతి గమనించిన కృష్ణ ఆమె మంచి గాఢనిద్రలో ఉండగా, బెడ్ షీట్ బలవంతంగా నోట్లో కుక్కి, అత్యాచారానికి పాల్పడ్డాడని వివరించారు. బాధితురాలి కేకలతో మరో డ్రైవర్ సిద్ధయ్య సహాయంతో కృష్ణ పరారయ్యాడని, తోటి ప్రయాణీకుల సహాయంతో బాధితురాలు 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసిందని చెప్పారు. పోలీసులు వచ్చి బస్సును నిలిపి, బాధితురాలిని వైద్యపరీక్షల కోసం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ గ్యార జగన్, సీఐ ఎన్. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు ఉపాధి అవకాశం కల్పించాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జులై 31(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్ బి కాలనీ పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్ పక్కన చైతన్య ఫుడ్ కోర్ట్ సమీపంలోని ఫిష్ మార్కెట్ ను తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్ పూర్ణిమ సింగ్, డిస్ట్రిక్ట్ ఫిషెర్మెన్ చైర్మన్ మన్నెరాజు, వైస్ చైర్మన్ కాపర్తి కృష్ణ మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బంది ఉన్న ప్రతీ మత్స్యకారున్ని ఆదుకునే విషయంలో నేడు కూకట్ పల్లి ఫిష్ మార్కెట్ ను సందర్శించానని, గత ప్రభుత్వంలో చేసినటువంటి అక్రమాలను వదలమని, చాలా మంది సభ్యులు కాని వాళ్ళు వ్యాపారం చేసుకుంటున్నారని, ఎవ్వరైనా నిజమైన మత్స్యకారులను ఇబ్బంది పెట్టి వారి ఆర్థిక పురోగతిని ఇబ్బంది పెడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎందుకంటే రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం అట్టడుగున ఉన్న మత్స్యకారులను ఆదుకోవడమే ముఖ్యమని, ఈ మార్కెట్ లో వచ్చే నెలలో సొసైటీ లో సభ్యత్వం ఉన్న ప్రతీ ఒక్క సభ్యుడు ఇక్కడ చేపలు అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోబోతున్నా మని అన్నారు. ఎవరైనా సభ్యులుగా లేని ఎంత పెద్ద నాయకుల అండ ఉన్న వారైనా సరే ఇక్కడ చేపలు అమ్మనియ్యమని అన్నారు. ఆన్లైన్ విధానాన్ని ఏర్పాటు చేసి తద్వారా వారికి సభ్యత్వ కార్డు ఇస్తామని, సభ్యత్వం ఉన్న వాళ్ళకి మాత్రమే ఇందులో స్థానం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ ఫిష్ మార్కెట్ ను సందర్శించాక ఒకరి పేరు మీద దుకాణం వస్తే ఇంకొకరు అద్దెకు ఇచ్చుకొని మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నారని, ఇంకా బిఆర్ఎస్ నాయకుల జులుం మార్కెట్ లో కనబడుతుందన్నారు. చైర్మన్ అవకాశం తీసుకొని నిష్పక్షపాతంగా విచారణ జరిపించి అన్యాయంగా దుకాణాల్లో ఉండి లబ్ధి పొందుతున్న వాళ్ళని, డబ్బులు వసూలు చేస్తున్న వాళ్ళని ఈ సొసైటీ నుండి తీసేసి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు సొసైటీ సభ్యత్వం కల్పించి ఉపాధి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఫిషర్ మెన్ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, సంజీవ్, అరవింద్ రెడ్డి, గంధం రాజు, ఫణి కుమార్, అప్పారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, శ్రవణ్, ప్రకాష్ ముదిరాజ్, అనిల్, మహేందర్, శేఖర్ గజానంద్, శివ చౌదరి, పవన్, అంజి, మహిళా డివిజన్ అధ్యక్షులు రజిత, మారుతీ, సంధ్య, రేష్మ, అరవింద మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు బ్యాగులు, పెన్నుల కిట్లను పంపిణి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: జులై 31(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తమ సొంత నిధులతో స్కూల్ బ్యాగులు, పెన్నుల కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గం బాలానగర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 170 విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలలోనూ కొనసాగిస్తున్నందుకు సంతోషంగా ఉంద న్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీలలో అభివృద్ధిని కాంక్షిస్తూ అత్యధిక నిధులు వెచ్చించి డివిజన్ అన్ని ప్రాంతాలలో నిధులు కెటాయించి నియోజకవర్గంలోని డివిజన్లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రధానంగా వర్షాకాలంలో నాలాల పరివాహక ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంది కార్పొరేటర్లకు, అధికారులకు సమాచారం అందజేస్తే నష్టపరిహారం జరగకుండా తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ఖాజా, అబ్దుల్ అజిజ్, ఎం.కె. నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాలు ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ చైర్మన్ వీరు యాదవ్



శేరిలింగంపల్లి, జులై 31(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ లో నివసించే పేద కుటుంబానికి చెందిన యువకుడు కారు ప్రమాదంలో ఒక కాలు విరిగిందని, ఈ మేరకు విరిసిన కాలుకు ఆపరేషన్ చేయాలని డాక్టర్లు తెలిపారు దాని వలన బి ఎన్ బి వై ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేసినట్లు బి ఎన్ బి వై ట్రస్ట్ చైర్మన్ బి ఎన్ వీరు యాదవ్ అతని పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు.

# కొబ్బరి బోండాం నీళ్లు.... ధరతో జనం గుండె గుభేళ్ళు

**ధరలో అడ్డు అదుపు లేకుండా**

**కొబ్బరి బొండం వ్యాపారుల దోపిడీ**

**బాటిల్ల సైజులో సైతం గోల్మాల్**

**కనబడుతున్న నియంత్రణ అధికారుల వైఫల్యం**





సికింద్రాబాద్, జులై 31 (వాయిస్ టుడే ప్రతినిధి): మానవ శరీరంలోకి తొందరగా చక్కర పరిమితిని (గ్లూకోస్), శక్తిని అందించడానికి తోడ్పడే వాటిలో కొబ్బరి బొండం నీళ్లు ఒకటి. ఎంతోమంది డాక్టర్లు చెప్పారు. చెబుతుంటారు.. ప్రతి ఒక్కరికీ విధితమే. అందరికీ అనుకూలంగా, తక్కువ ధరలో విరివిగా దొరికే కొబ్బరి నీళ్లు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే వి అని రాబోయే రోజుల్లో మాట్లాడు కోవాల్సి వస్తుందేమో.

అవును నిజమే ప్రస్తుతం పరిస్థితి అలాగే తయారైంది. ధరల విషయంలో అధికారులు పట్టించుకోక, వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయి, వ్యాపారులు వారి ఇష్టం వచ్చిన రీతిలో ధరలు పెంచుతూ జనాల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం 60 రూపాయలు నుండి 80 రూపాయల వరకు ఉన్న లీటరు కొబ్బరినీళ్ళ ధర పెరుగుతూ క్రమంగా మూడు నెలల క్రితం వరకు 100 నుండి 120 రూపాయల వరకు చేశారు. ప్రస్తుతం లీటర్ కొబ్బరి బొండం నీరు మార్కెట్లో 150 నుండి 180 రూపాయల వరకు పెంచారు. ఆసుపత్రుల ఆవరణ ల లో అయితే మాత్రం ఇంకా ఎక్కువ ధరనే తీసుకుంటారు. పోనీ ఆ ధరను తీసుకున్న బోండాం నీళ్లు కరెక్ట్ గా లీటర్ బాటిల్లో నింపి ఇస్తారా అంటే అది లేదు. ( మొదట్లో ప్రతి వ్యాపారస్తులు లీటర్ బాటిల్ లో నే నింపిచ్చేవారు)ఈ రోజుల్లో ఎక్కువ శాతం చిరు వ్యాపారస్తులు నీళ్లు నింపి ఇచ్చే బాటిల్లు 750 నుండి 850 ఎమ్మెల్ బాటిల్లో మాత్రమే ఉంటున్నాయి. చేసేది ఫుట్ పాతుల పై చిరు వ్యాపారమే.. అయినా కొన్ని ప్రాంతాల్లో వారి సంపాదన ఘనంగా నే ఉంటుంది. ఈ చిరు వ్యాపారంతో నే కోట్ల సంపదలు పడగలెత్తిన వ్యాపారస్తులు ఉన్నారు.

వ్యాపారస్తులకు ఒక్క బొండం హోల్సేల్గా 20 నుండి 25 రూపాయలుగా పలుకుతున్నా, విడిగా ఒక్క బొండం 50 రూపాయలు అమ్ముతూ వ్యాపారస్తులు లాభాలు గడిస్తూ, తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన ఆశతో, కొత్త కొత్త ఆలోచనలతో, జనాల్ని మోసం చేయడం లో నేర్పరులుగా తయారవుతున్నారు. లీటర్ బాటిల్ 1000ml లేదా 910 ml ఉండాల్సిన చోట బాటిల్ సైజ్ తగ్గించి 750ml నుండి 850ml బాటిళ్ల లో కొబ్బరి నీళ్ళు నింపి అమ్ముతూ జనాల్ని మోసం చేస్తున్నారు.

**ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్న బాటిల్ కంపెనీలు**

**బాటిళ్ళ తయారీదారులపై కరువైన అధికారుల నీఘా**

**బాటిళ్ళ వాటం**

బాటిల్స్ తయారు చేసే కంపెనీలపై అధికారుల నిఘా కరువై, ఫ్యాక్టరీ పరిమితులను అధిగమించి యాజమాన్యం, వారి ఇష్టా రీతిలో బాటిల్ల సైజులు తయారు చేస్తూ, విచ్చలవిడిగా బాటిళ్లను బహిరంగ మార్కెట్లో ప్రవేశపెడుతున్నారు ఫ్యాక్టరీ యజమానులు. అంతేకాకుండా,

వ్యాపారస్తులకు లీటర్ బాటిల్స్ ఇవ్వాల్సిన చోట, తక్కువ సైజు బాటిల్స్ వల్ల వచ్చే లాభాలు తెలిపి, చిరు వ్యాపారస్తులు వారే తక్కువ సైజులు బాటిల్లు తీసుకునేలా అలవాటు చేస్తూ, పరోక్షంగా ప్రజల జేబులకి చిల్లులు పెడుతూ, కనబడని బడా మోసగాళ్ళు గా ఫ్యాక్టరీ యజమానులు ముందంజలో ఉంటున్నారు. అటు బాటిల్స్ తయారు చేసే ఫ్యాక్టరీ యజమానులు, ఇటు కొబ్బరి బొండం అమ్మే వ్యాపారస్తులు జనాల్ని ప్రత్యక్షంగా పరోక్షంగా మోసం చేస్తూనే ఉన్నారు. అధికారులు ఇలాంటి మోసాలు చేస్తున్న వారిని పసిగట్టి ఫ్యాక్టరీ యజమాన్యంపై, వ్యాపారస్తుల పైన నిఘా ఉంచి తగు చర్యలు తీసుకోని, శిక్షించాల్సిన అవసరం బాధ్యత ఎంతైనా ఉందనీ ప్రజలు అంటున్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉద్యోగుల బదిలీలు జరగాల్సిందే...



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: తెలంగాణ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో పనిచేస్తున్నటువంటి అధికారులు, ఉద్యోగుల యొక్క బదిలీలను ఆపాలని నిన్న అసెంబ్లీ సాక్షిగా ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దేవాదాయ మినిస్టర్ కొండా సురేఖ మురళి విన్నవించుకున్న సందర్భంగా స్థానికంగా విమర్శలు లేవనెత్తుతున్నాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ బిజెపి శాఖ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలవక ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వము స్థానికంగా పనిచేసినటువంటి ఉద్యోగులను 12 సంవత్సరాల నుంచి బదిలీ లేకుండా పోవడంతో ఆ ఆలయంలో అవినీతి పేరుకు పోతుందని ఆనాడు చెప్పి ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మాట మార్చి దేవస్థాన ఉద్యోగుల బదిలీలు ఆపడానికి ప్రయత్నం చేస్తుంటే అనుమానాలు రేకెత్తేస్తున్నాయని మీరు లంచం తీసుకున్నారా?లేక డబ్బులకు అమ్ముడుపోయారా? ఏ విధమైన కారణంతోటి బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట దేవస్థానం అధికారుల బదిలీలను అడ్డుకుంటున్నారు మీరు ఎమ్మెల్యేగా గెలిచిన మొదటిగా యాదగిరిగుట్ట పట్టణంలో మెయిన్ రోడ్డు నుండి ఫ్లైఓవర్ ని గడ్డపారలతో కూల్చితామని ప్రజలకు ప్రగబాలు పలికి నేటికి ఆరు నెలలు కావస్తున్న ఆ పనిపై మీకు చిత్తశుద్ధి లేకుండా పోయింది ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ద్వారా ఎమ్మెల్యేకు హెచ్చరిస్తా ఉన్నాము తక్షణమే యా.గుట్ట దేవస్థానంలో బదిలీలు జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అవసరం అయితే రేపు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దిష్టి దద్దం చేయక చేయడానికి కూడా వెనకాడమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు బందారపు మల్లేష్, నరేష్, కాదూరి అచ్చయ్య, బెలిదే అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మేమెంతో మా వాటా అంత బీసీ కుల గణనా చేసి రిజర్వేషన్లు కల్పించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ నేత



వాయిస్ టుడే ప్రతినిధి 1ఆగస్టుహుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ నేత మాట్లాడుతూ బీసీ కుల గణన ఘనంగా జరిగాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన కోరారు బీసీలకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పక్క అమలు చేయాలని దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలని కోరారు ఈ దేశంలో ఉన్న జంతువులకు లెక్కలు ఉంటాయి కానీ బీసీలకు కులగణన ఎందుకు జరగడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు దేశానికి స్వతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తయినప్పటికీ బీసీ కుల గణనజరగకపోవడం ఎంతో బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు జీవో ఇచ్చి ఐదు మాసాలు పూర్తయినా కూడా ఇంతవరకు మొదలు పెట్టకపోవడం బాధాకరమన్నారు మేమెంతో మా వాటా అంతే ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు తెలంగాణలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్ శాతాన్ని పెంచేలా గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు లేదంటే బీసీలమంతా ఏకమై గ్రామ గ్రామాన ఉద్యమం చేపడతామని తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న వెనుకబడిన వర్గాల రాజ్యాధికార స్థానంలో బీసీల స్థానం ఎక్కడ అని ప్రశ్నించారు ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని పోరాటానికి బీసీల అందరం ఐక్యతతో ముందుకు వెళ్దామని వలస సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు.

## తెలంగాణ ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా బెజ్జంకి సంజీవ్ ఎన్నిక



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 1 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన బెజ్జంకి సంజీవను తెలంగాణ ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినట్లు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ తెలిపారు ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శీను రాష్ట్ర కమిటీ సిద్దిపేట జిల్లా కమిటీకి మరియు మండల కమిటీలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు నిరంతరం జాతభివృద్ధికి దోహదపడుతూ సాయి శక్తుల పని చేస్తానని అలాగే ప్రతి గ్రామాన ఎమ్మార్పీఎస్ జండా ఎగరవేస్తానని నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి దేవలపల్లి రాజేందర్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ మద్దూరు మండల కార్యదర్శి చిలుక శోభన్ చేర్యాల మండలం నాయకులు చూచు తిరుపతి భూమిగారి విజయ్ బొక్కల రాజు లింగాల నరసింహులు దేవులపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ హాస్పిటల్‌లో ఖాళీలు భర్తీ చేయాలి

### సీపీఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

భద్రాచలం, జూలై 31 (వాయిస్ టు డే ) భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఖాళీలు గా ఉన్న వైద్యు, నర్సింగ్, ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలనీ: సీపీఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమస్య పై దశల వారీ ఆందోళన లు నిర్వహించిన సీపీఎం బుధవారం హాస్పిటల్ వద్ద నిరసన దీక్ష చేపట్టింది. పలువురు పట్టణ ప్రముఖులు, లయన్స్ క్లబ్ కి చెందిన ప్రముఖులు ఈ దీక్ష శిబిరం ను సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఆసుపత్రి లో ఎన్నో రోజుల నుండి పలు ముఖ్యమైన వైద్యుల పోస్టులు, నర్సింగ్ పోస్టులు ఖాళీ గా ఉండటం తో సుదూర ప్రాంతాల నుండి వచ్చే రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం నాయకులు ఈ సందర్భం గా పేర్కొన్నారు. ఈ విషయమై గతం లో పలుమార్లు ఎంఎల్ఏ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ మాత్రం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ నేపథ్యం లో ప్రభుత్వ హాస్పటల్ ఎదుట సీపీఎం ఆధ్వర్యం లో నిరసన దీక్ష చేపట్టినట్లు ఆ పార్టీ నాయకులు ఎం. బాల నర్సారెడ్డి, గడ్డం స్వామి తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమాన్ని ప్రముఖ బిపియల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి వెంకటరామారావు, డి. లక్ష్మి, నాదెండ్ల లీలావతి, నకిరికంటి నాగరాజు, లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామ లింగేశ్వర రావు, వై. సూర్య నారాయణ, పల్లింటి దేశప్ప, దాట్ల రాజు దీక్షా శిబిరం నీ సందర్శించి తమ సంఘీభావం తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

వాయిస్ టుడే జులై 31( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల్ పాములపర్తి గ్రామలో 31 జులై 2024. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఎం. బాలకృష్ణ 12వేల రూపాయలు మరియు దానమైన. ముత్తమ్మ కి 19 వేల రూపాయల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తాజా మాజీ సర్పంచ్ పి. తిరుమల్ రెడ్డి ఉపసర్పంచ్ పద్మ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి కుమార్ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి బాలకృష్ణ మరియు నాగరాజు, లక్ష్మణ్,పరశురాములు, దేగల స్వామి.మంగి కిషన్.రాజయ్య. నవీన్. తదితర పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# బి.ఎస్.ఎన్.ఎల్ ఆదరించండి

### కొత్తగూడెంలో ఉద్యోగులు, సిబ్బంది ప్లే కార్డ్సుతో బైక్ ర్యాలీ చేపట్టి అవగాహన

### అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్

### రాబోయే రోజుల్లో బి.ఎస్.ఎన్.ఎల్‌కు పూర్వవైభవం

### మెరుగైన సేవలు అందిస్తాం ఎంజీఎం జి.సుభాష్.




(భద్రాద్రి కొత్తగూడెం, వాయిస్ టుడే జులై 31 ) భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగం లిమిటెడ్ ( బి.ఎస్.ఎన్.ఎల్) ను ఆదరించాలని ఏజీఎం జి. సుభాష్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో ఉద్యోగులు, సిబ్బంది ప్లే కార్డ్స్ చేత పట్టుకొని బైక్ ర్యాలీని నిర్వహించి వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం డి.ఈ కార్యాలయం నుంచి సెంట్రల్ పార్క్ వరకు, తిరిగి విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డు వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏజీఎం మాట్లాడారు.ఈ సందర్భంగా..దేశంలో ప్రభుత్వ రంగ స%శీ%స్థల్లో ఒక వెలుగు వెలిగి..మొదటిస్థానంలో ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు.టెలికాం రంగంలోనే రారాజుగా కొనసాగి.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగానికి ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తూ%శీ%దన్నారు.ఇటీవల ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల నెట్వర్క్ సంస్థలు తమ టారీఫ్ ప్లాన్స్ ను అమాంతం పెంచడంతో వినియోగదారుల చూపులు మరోసారి బి.ఎస్.ఎన్.ఎల్ వైపు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే అన్నీ కంపెనీల కష్టమర్ దేవుళ్లను అక్షరించేలా బి.ఎస్.ఎన్.ఎల్ ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు.ప్రస్తుతం ఇతర కంపెనీలతో పోల్చుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్ టారీఫ్ ధర పర్వాలేదనేలా ఉన్నాయని వినియోగదారులు తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.పూర్తిస్థాయిలో సిగ్నల్స్,ఇంటర్నెట్ స్పీడ్,సర్వీస్ లు అందుబాటులో ఉండడం వినియోగదారులకు కలిసివచ్చే అంశంగా ఉందని అభిప్రాయాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.గత నెలరోజుల నుంచి భద్రాద్రి జిల్లాలో ఫ్రీ సిమ్ మేళా నిర్వహిస్తున్నామని దానికి అపూర్వ స్పందన లబిస్తుదన్నారు.

వివిధ నెట్వర్క్ నుండి పోర్ట్ అవుట్ చేసుకొని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ లోకి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో వినియోగ దారులకు 4జి సిమ్ కార్డును ఉచితంగా అందజేసి వారుకోరుకున్న టారీఫ్ రీఛార్జ్ కే చెల్లిపులు తీసుకుంటున్నామని తెలిపారు.బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రణాళిక బద్ధంగా, ఉన్నతాధికారుల సూచనలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎఫ్.టి.టి.హెచ్, ల్యాండ్ ఫోన్ లను ప్రజలకు మరింత చేరువ చేసే పనిలో నిమగ్నమవుతున్నారని తెలిపారు.చౌక ధరలకే తమ మొబైల్ వినియోగ దారులకు 4జి సేవలను అందిస్తుందన్నారు. వినియోగ దారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఎస్డిఓపి బానోత్ సక్రు, ఎస్ డి ఈ మదన్ గోపాల్, షకీల్, గోపి రాజేష్, అజయ్, జే టి ఓ లాలు నాయక్, అశోక్, రామరాజు, సందీప్, గణేష్, నరేష్, అంకిత్, రమేష్, నీరజ, సైదులు, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, జేఈ లు నూర్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, మాన్ సింగ్, ఆశీర్వాదం, టెక్నీషియన్లు నిరంజన్, రాంకుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సీత, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్, మజీద్, విక్టర్, డేనియల్, జాన్సన్, ఫ్రాంచైజీస్ మురళి, బాలు, పాషా, యాదగిరి,బాలాజీ,నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

**అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్**

బి.ఎస్.ఎన్.ఎల్ లో కేవలం రూ. 108 లకే 28 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 1జి.బి డేటా, 100 ఉచిత ఎస్.ఎమ్.ఎస్ వినియోగించుకోవచ్చు.అదేవిధంగా రూ. 249 లకే 45 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 2జిబి డేటా, 100 ఎస్.ఎమ్.ఎస్ ఉచితంగా పొందవచ్చు.మరెన్నో ఆఫర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.



## గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో వసతి సౌకర్యాలు కల్పన: ఐటిడిఎ పిఓ రాహుల్

భద్రాచలం, జూలై 31 (వాయిస్ టు డే ) గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో అనేక వసతి సౌకర్యాలు కల్పించామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం తన ఛాంబర్ లో ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాల,బాలికలు 29 మంది దరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేశామని అన్నారు. ఆరవ తరగతిలో రెండు సీట్లకు గాను ముఖర చైతన్య, తుమ్మిశెట్టి నక్షత్ర ,ఎరుకల కులానికి చెందిన వారని, ఎనిమిదవ తరగతిలో హరీష్, కృష్ణ, కిషోర్, సూర్య, తేజ, భాను ప్రకాష్ ,స్వాతిక ,లంబాడ కులం నాకు చెందిన బాలురకు కేటాయించబడినదిని, ఫణి కుమార్ ఎరుకల కులానికి చెందిన బాలుడని, 9వ తరగతిలో వడితియా నాని, లంబాడ కులానికి చెందిన వారు లక్కీ డ్రాలో సీట్లు లభించాయని ఆయన అన్నారు. 06,08,09 కేటగిరీలలో ఐదుగురిని వెయిటింగ్ లిస్టులో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసామని ఆయన అన్నారు. డ్రాలో సీటు వచ్చిన పిల్లలు ఆయా తరగతులలో చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న పిల్లలకు సీట్లు కేటాయించబడతాయని ఆయన అన్నారు.పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సీట్లు సంపాదించిన పిల్లలను తప్పనిసరిగా చేర్పించాలని తెలుపుతూ, సీట్లు లభించిన బాల బాలికలకు ఆయన అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, డీఈఓ కార్యాలయం సి ఎం ఓ రాజశేఖర్, ఏవో నారాయణరెడ్డి, అకౌంటెంట్ శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం

### యాచకులకు, వృద్ధులకు అన్నదానం



భద్రాచలం, జూలై 31 (వాయిస్ టు డే ) భద్రాచలం చర్ల రోడ్డులో గల కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలందించి వారి ప్రశంసలు పొందాలని సూచించారు. వ్యాపారంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని, వాటన్నిటిని దాటుకుంటూ 12వ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు. వ్యాపారంతో పాటు ప్రజా సమస్యలపై జర్నలిస్టుగా కిరణ్ కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. ట్రాఫిక్ ఎస్సైను కిరణ్ ఫ్లెక్స్ యజమాని శాలువాతో సత్కరించారు. పట్టణ ప్రముఖులు గాదె మాధవరెడ్డి మాట్లాడుతూ ఒత్తిడితో కూడుకున్న జర్నలిజంలో ఉంటూ, ఫ్లెక్స్ ప్రింటింగ్ వ్యాపారం లో కూడా రాణించడం గొప్ప విషయమని అభినందించారు. రానున్న రోజుల్లో వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. వార్షికోత్సవం రోజు వృద్ధులకు, యాచకులకు అన్నదాన కార్యక్రమం చేయడం ఉన్నతమైన ఆలోచన అని మాధవరెడ్డి ప్రశంసించారు.

**యాచకులకు అన్నదాన కార్యక్రమం:** కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం సందర్భంగా బస్టాండ్, రామాలయం ఏరియా లతో పాటు పట్టణ ప్రధాన రహదారుల్లో ఉన్నటువంటి 50 మంది వృద్ధులకు, యాచుకులకు భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందజేసినట్లు కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళీ, మీడియా మిత్రులు శ్రీనివాస్, సుధీర్, పండు,జీవన్, మోహన్ ట్రైలర్స్, బాలు, రవి కుమార్, గోపి,వినయ్, రవి,పులి ప్రసాద్, తెనాలి, పవన్, సాయి,శశి, కుమార్ పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో హరితవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 31) బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ మోడల్ అంగన్వాడి మరుగుదొడ్లు రేగళ్ల, బావోజీ నగర్ తండాల్లో ఏర్పాటుచేసిన హరితవనాలను పరిశీలించారు. ముందుగా లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడీ పాఠశాలలో చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన మోడల్ మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వనమోహత్సవంలో భాగంగా రేగళ్ల బావోజి తండాల్లో హరితవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమం అని రాష్ట్రంలో అడవులను పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగళ్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 12 ఎకరాల అటవీ ప్రాంతంలో 6000 మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా నాటామని తెలిపారు. నాటిన మొక్కల్లో ఉసిరి, చింత, నేరేడు, వేప,రాగి,వెలగా, సీతాఫలం మరియు మామిడి తదితర మొక్కలు ఉన్నాయని తెలిపారు.మొక్కకు మొక్కకు మధ్యసరైన దూరము ఒక పెద్ద మొక్క తదుపరి ఒక చిన్న మొక్క ఉండే విధంగా ప్లాంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే బుధవారం ఉదయం 6:30 గంటలకు గ్రామంలోని యువకులతో పాటు నేను కూడా వస్తాను అందరం కలిసి నాటిన మొక్కలకు పాదులు చేద్దాం అని తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఒక నీటి కుంట ఏర్పాటు చేసి అజోల్లా పంపకం చేపట్టాలని సూచించారు. అనంతరం మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవిపల్లి, ఎంపీ ఓ, అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీవో ఈజీఎస్, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో ఉచితంగా విద్య వైద్యం అందించాలి

### సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు

షాద్ నగర్ /వాయిస్ టుడే /జులై 31: దేశంలో ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పాలక పక్షాలు కూడు గూడు గుడ్డ తో పాటు ఉచిత విద్య. వైద్యం ను అందించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో కాకా రిసార్ట్లో జరుగుతున్న సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని క్లాస్ను బోధించారు రాష్ట్రంలో పైసా ఉంటేనే ప్రైవేటు వైద్యం విద్య అందుతుందని సామాన్య పేద ప్రజలకు పేదలకు అందని ద్రాక్షలా మారిందన్నారు ప్రైవేటు విద్యావ్యై వైద్యం మారిందన్నారు అందుకు పాలక పక్షాలు ధనిక దేశాలు లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకుని మన దేశంలో అమలు చేయాలని ఆయన అన్నారు అదేవిధంగా కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ రాజు. చంద్రమోహన్ .జగదీష్. పగడాల యాదయ్య. సామెల్ శోభన్ .కవిత. చంద్రమోహన్ నర్సిరెడ్డి. కిషన్ శ్రీనివాసరెడ్డి .నరసింహ. జంగయ్య . శ్రీను నాయక్ ఈశ్వర్ .కుర్మయ్య. కొంగరి నర్సింలు. దుబ్బాక రామచందర్ రామకృష్ణ రెడ్డి మీది పేట రాజశేఖర్ పద్మారెడ్డి గోపాల్ లక్ష్మి .శంకర్ . ప్రకాష్ కారత్ రాజు బ్రహ్మయ్య.జగన్. చరణ్ దేవేందర్ రుద్ర కుమార్ యాదగిరి వెంకటేష్ లక్ష్మీ శంకరమ్మ సప్న మరియు జిల్లా ముఖ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సౌలభ్యం కోసం ఫంక్షన్ హాల్‌లు ఉపయోగపడాలి

### సాయి రాం కన్వెన్షన్‌హాల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్ నగర్ /వాయిస్ టుడే /జులై 31: ప్రజల యొక్క, అవసరాలకు శుభకార్యాలకు పంక్షన్ హల్ లు అందుబాటులో ఉండి ఉపయోగపడాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు అన్నారు. బుధవారం నందిగామ మండలకేంద్రం అయ్యప్ప టెంపుల్ వద్ద సాయి రాం కన్వెన్షన్ హాల్ ను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. పంక్షన్ హల్ లు సామాన్యులకు అందుబాటు ధరలో ఉండి, ఉత్తమ సేవలందించాలని ఆయన కోరారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ చిన్నా, పెద్ద శుభకార్యాలు పంక్షన్ హల్ లోనే జరుపుతున్నారని ఆయన అన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన సేవలందించి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



## సేవాలాల్ సేన మండల అధ్యక్షులుగా బాలు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండలం కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శులు లావుడియా వెంకటేష్ నాయక్, గుగులోతు బద్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని మండల కమిటీలను నియమించాలన్న వారి పిలుపు మేరకు బుధవారం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షులుగా బోడ బాలు నాయక్, ఉపాధ్యక్షులుగా బోడ రవి నాయక్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రాజు నాయక్, అధికార ప్రతినిధిగా రమేష్ నాయక్ నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారికి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది. ఆగస్టు 9వ తేదీన హైదరాబాద్ సరూర్ నగర్ లో బాబు జాగ్జీవన్ రామ్ భవన్ లో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జిల్లా కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, అనుబంధ కమిటీ నాయకులు, మేధావులు, విద్యావంతులు, మహిళలు, గురువులు, జాతి మనుగడ సాధనె లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సంసిద్ధమై అధిక సంఖ్యలో పాల్గొని సేవలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, రాజు, రవి, ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు ఆహార పొట్లాల అందచేత



భద్రాచలం, జూలై 31 (వాయిస్ టు డే ) భద్రాచలంలోని చేతనా మీ సేవా నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్ పుట్టిన రోజు సందర్భం గా బుధవారం యాచకులకు ఆహార పొట్లాలను అందచేశారు. రంజిత్ మిత్రబృందం ఆద్వర్యం లో ఈ కార్యక్రమ నిర్వహించినట్లు వారు తెలిపారు. గిరిజన సంఘం నాయకులు పూనెం కృష్ణ, మహిళా సంఘం నాయకురాలు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ మీ సేవా ద్వారా అందరికీ ప్రభుత్వ సేవలను అందించే రంజిత్ పరోపకారంలోను ముందుండటం అభినందనీయమని అన్నారు. అనాధలకు, విపత్కర స్థితిలో ఉన్న పలువురికి ఆయన ఆర్థిక సాయం అందచేసిన ఘటనలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఇటువంటి మంచి వ్యక్తి భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు, రంజిత్ నాయక్, ఆసన్ మిథేన్ పాల్గొన్నారు.



## ప్రముఖ వార్త పాత్రికేయులు వెంకటేష్ చారిని పరామర్శించిన రామకోటి రామరాజు

వాయిస్ టుడే జూలై 31 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన ప్రముఖ వార్త పాత్రికేయులు వెంకటేష్ చారి ద్విచక్ర వాహనానికి అడ్డంగా వచ్చిన శునకాలతో గాయాల పాలయ్యారు . వెంకట చారి నివాసంలో పరామర్శించి ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. వీధి కుక్కకల వల్ల చాలా మంది గాయాలపాలు అవుతున్నారని కుక్కల పై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక కార్యకర్త సాధిక్ పాషా, స్వామి చారి తదితరులు ఉన్నారు.



## ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

### ఈ సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: పరకాలలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం నిర్మాణంలో ఉన్న పరకాల ఆసుపత్రిని సందర్శించి అన్ని అంతస్తులను పరిశీలించి త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్లాన్ ను పరిశీలించి ఏ వార్డులు ఎక్కడ ఉన్నాయని అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి నిర్మాణం 35 కోట్ల రూపాయలని తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో పనిచేసి ఆసుపత్రి త్వరగా అందుబాటులోకి వచ్చేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పరకాల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కొరకు ఇంత క్రితమే దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ దరఖాస్తుల్లో ఏమైనా తప్పులుంటే సరిచేసుకోవడానికి సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తనిఖీ చేసి అక్కడున్న అధికారులతో మాట్లాడుతూ ఎవరైనా దరఖాస్తుదారులు వస్తే వెంటనే సరిచేసి పంపించాలని ఆదేశించారు. అక్కడున్న రిజిస్టర్ ను తనిఖీ చేసి రోజుకు ఎంతమంది దరఖాస్తుదారులు వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం దరఖాస్తులు సరిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ నారాయణ, ఈ.ఈ ప్రసాద్, ఎంపీడీవో ఆంజనేయులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మట్టా రవీందర్ రెడ్డి సిఫారసుతో గంధసిరి పురాతన శివాలయానికి 2 కోట్ల నిధులు

### డిప్యూటీ సీఎం భట్టి హాయంలో గంధసిరి పురాతన శివాలయానికి మహర్ధశ



ముదిగొండ జూలై 31 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి గ్రామంలో 800 సంవత్సరాల పురాతన కాలంనాటి శివాలయం అభివృద్ధి కొరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు ఆయన సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని దృష్టికి కాంగ్రెస్ మధిర నియోజవర్గ ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి తీసుకెళ్లగా స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2 కోట్ల రూపాయల నిధులను గంధసిరి పురాతన శివాలయం అభివృద్ధి కొరకు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ సందర్భంగా నిధుల మంజూరు కొరకు ప్రత్యేక చొరవ చూపి అలాగే గ్రామ పురాతన శివాలయం అభివృద్ధిపై దృష్టి సారించిన మధిర నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి కి గంధసిరి గ్రామ ప్రజలు మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం




వాయిస్ టుడే జులై 31 ( సిద్ధిపేట్ జిల్లా ప్రతినిధి ) ధర్మ సమాజ్ పార్టీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయనున్నట్లు ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ అన్నారు. స్థానిక ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బుధవారం సిద్ధిపేట జిల్లా ప్రెస్ క్లబ్ లో ధర్మ సమాజ పార్టీ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అన్ని మండలాల్లో పార్టీ బలోపేతం చేయడానికి సంస్థాగత నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని మండలాల్లో, గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కమిటీ ల నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ధర్మ సమాజ్ పార్టీ పోరాటం చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంద జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కార్యదర్శి డిబి .రాజు, జిల్లా నాయకులు ప్రసన్న, అనిల్,దీపక్,సురేష్,ప్రశాంత్,మల్లేశం,ఎల్లయ్య,సురేష్,అంజిబాబు,కనకరాజు,రాజశేఖర్ ఉమ్మడి మెదక్ జిల్లా ( డి ఎస్ యు ) ఇన్చార్జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ లేని మాఫీ..

**మిత్తి పైసలు కట్టేందుకు అప్పులు చేస్తున్న అన్న దాతలు**

**అంతా ఆగమాగం...అయోమయం.**

**రాష్ట్రమంతా ఇవే తిప్పలు... 12 రోజులుగా తప్పని ప్రదక్షిణలు**

**ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదల కోసం ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం పాలసీ ప్రకటించలేదు**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య**



వాయిస్ టుడే జూలై 31( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా జగదేవపూర్ తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పై బి అర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.డిసెంబర్ తొమ్మిదో తేదీన రుణమాఫీ చేస్తామని కాలయాపన చేస్తుందన్నారు.

లక్ష, లక్షన్నర లోపు రుణాలు తీసుకున్న రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలకు పోతున్నా.. క్షేత్రస్థాయి లో వేల మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎందుకు మాఫీ కాలేదని.. అటు వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ, ఇటు బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని. రుణమాఫీ అయినవాళ్లూ మిత్తి పైసలు కట్టేందుకు నానా కష్టాలు పడుతున్నారని తెలిపారు. వడ్డీ కడితేనే మాఫీ అని బ్యాంకులు తెగేసి చెప్పడంతో దిక్కులేక కొత్తగా అప్పు తెచ్చి మరీ కడుతున్నారు. ఒక్కోక మండలం లో ఒక్కో పరిస్థితి..అంతా అయోమయం.. గందరగోళం.వాస్తవ సంఖ్య కు రుణమాఫీ అయిన సంఖ్యకు రెట్టిం పు స్థాయిలో వ్యత్యాసం ఉండటమే ఇందుకు కారణం అన్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేదల కోసం ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం పాలసీ ప్రకటించలేదని సూచించారు.

భరాస ఆయాంలో మేము రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడుతుంది. మేము రైతులకు ఇచ్చిన డబ్బులను దుర్వినియోగం చేసినట్టు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రువు ప్రభుత్వం అని సూచించారు. భరోసాయంలో ఉన్న సంక్షేమ పథకాలు విద్యుత్ నీటి సరఫరా గొర్రెల పంపిణీ. కెసిఆర్ కిట్టు. రైతుబంధు రైతు బీమా. కళ్యాణ లక్ష్మి. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ. రైతు భరోసా గురించి ప్రభుత్వం అన్నదాతలను ప్రజలను గొంతు కోసింది అన్నారు. దళిత బంధు పథకం ప్రస్తావనే లేదని దళితులు అంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారని ఒత్తి పలకడం తప్ప బట్టి కొత్తగా చెప్పిందేంలేదని రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారని తెలిపారు. ఆరోగ్య లక్ష్మి కింద రూ. 10 లక్షల పథకం అమలు చేస్తే, రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా రూ. 10 లక్షలు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలకు రూ. 2500 ఇస్తామన్న మాట ఏమైందని, వృద్ధులకు డిసెంబరు నెల నుంచి రూ.4 వేల పెన్షన్ ఇస్తామని, ఏడు నెలలైనా ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తమే భరిస్తామని రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## గా పేరుగాంచిన హుస్నాబాద్ పట్టణంలో పందులతో ప్రజలు బెంబేలు

**రోగాల బారిన పడుతున్న కాలనీవాసులు**

**సమాచారం ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**దుర్వాసన దోమలతో ప్రజలు ఆగమవుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు**



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 1హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం స్మార్ట్ సిటీగా పేరుగాంచి రెండు సార్లు జాతీయస్థాయిలో అవార్డు తీసుకోవడం జరిగింది కానీ పట్టణంలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది పట్టణంలోని సుభాష్ నగర్ బీసీ హాస్టల్ వెనకాల కాలనీలో పందుల బెడద ఎక్కువగా ఉందని దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామని హుస్నాబాద్ మున్సిపల్ అధికారికి వార్డు కౌన్సిలర్ కు ఎన్నిసార్లు సమాచారం ఇచ్చినప్పటికీ సమస్యను పట్టించుకోవడం లేదు. మరి అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు ప్రజలంటే పట్టింపు లేదా అంత నిర్లక్ష్యమా ఇందులో లోపం ఎవరివల్లా ఉంది అధికారుల వలన ప్రజాప్రతినిధుల వలన తెలియాల్సిన అవసరం ఉంది అని ప్రజలు కోరుకుంటున్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మేల్కొని రెండో వార్డ్ లోని ప్రజలకు దుర్వాసన నుంచి మరియు పందుల బెడద నుంచి విముక్తి కలిగించాలని రెండో వార్డు ప్రజలు కోరుకుంటున్నారు కమిషనర్ జర దయచేసి మా రెండో వార్డ్ ప్రజల దుస్థితిని గమనించగలరని విన్నపం లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనుండి అయినా కూడా కమిషనర్ మున్సిపల్ కార్మికులు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారో తెలుసుకోవాలని ప్రజలు ముఖ్యంగా రెండో వార్డు ప్రజలు విన్నపంగా తెలియజేస్తున్నారు.



## సాజిద్ కుటుంబానికి సద్దాం ఆర్థిక సహాయం

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఇటీవల లారి ఆక్సిడెంట్లో గాయపడి హస్పటల్ నుండి ఇంటికి వచ్చిన సాజిద్ ను వేలేరు మాజీ ఉపసర్పంచ్ సాజిద్ నివాసానికి వెళ్లి సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి అండగా ఉంటానని 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఘటనపై అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి మరిన్ని సహాయ సహకారాలు అందచేస్తానని సద్దాం హామీనిచ్చారు. ఈ పరామర్శలో వార్డు మెంబర్ బైరి అనిల్ యూత్ కాంఁగెస్ పార్టీ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, యువజన నాయకులు కూరపాటి శ్రీకాంత్, రమేష్, రాకేష్, రాజశేఖర్, సంపత్, సలీం, రాకేష్, రమేష్ తదితరులు ఉన్నారు.



## మంచి విద్యా బోధనతో యాదగిరిగుట్ట ప్రభుత్వ పాఠశాల

### చదువుల తల్లి వడిలో విద్యార్థులు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి విద్యాబోధన బోదిస్తున్న ఉపాధ్యాయులు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సక్సెస్) మీడియం యాదగిరిపల్లి లో మునుపటి ఏడు కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగిందని,ప్రస్తుతం 255 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రభుత్వం ద్వారా కేటాయించిన స్కూల్ లో ప్రతి విద్యార్థి కి రెండు జతల యూనిఫాం తో పాటు పాఠ్యపుస్తకాలు కూడా విద్యార్థులకు అందించామని స్కూల్ ఉపాధ్యాయు తెలిపారు..అంతేకాకుండా పాఠశాలలో ప్రతి రోజూ సన్న బియ్యంతో వండిన పౌష్టికాహారం రుచిరమైన భోజనం, అలాగే రెండు రోజుల ఒక్కసారి ఉడకపెట్టిన కోడి గుడ్డు భోజనం తో పాటు ఇస్తున్నామని స్కూల్ ఇంచార్జ్ టీచరు అన్నారు. ప్రవేట్ స్కూల్ లకు తీసిపోకుండా.. విద్యార్థుల అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించారు.ప్రభుత్వ పాఠశాలలో చేరడానికి యాదగిరిగుట్ట పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.. మా స్కూల్లో మా టీచర్లు పాఠాలు బాగా అందరికీ అర్థం అయ్యేలా విద్యా బోధన,చక్కటి ఆదరణ పొందిన ఉపాధ్యాయులు అని, మధ్యాహ్న భోజనం కూడా రుచికరంగా ఉంటుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు..

## టూ వీలర్ మెకానిక్‌లకు బిఎస్ 6 సర్టిఫికెట్ అందజేత

వాయిస్ టుడే జూలై 31 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లాలో టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాస్ట్రాల్ ఫిలిం కంపెనీ గతంలో బిఎస్ సిక్స్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తడిసిన వెంకటరెడ్డి మాట్లాడుతూ కాలంలో బీఎస్ సిక్స్ ట్రైనింగ్ చాలా అవసరమని అన్నారు.అనంతరం ట్రైనింగ్ పూర్తి చేసిన మెకానిక్ లకు క్యాస్ట్రాల్ ఫిలిం కంపెనీ,క్యాస్ట్రాల్ ఆయిల్ సర్టిఫికెట్ అందజేశారు.సర్టిఫికెట్ అందుకున్న మర్కుక్ మండల ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ,కోశాధికారి శ్రీరామ్ నరేష్, దుబ్బాక సురేష్,బచ్చలి ఆనంద్,మెరుపు సిద్ధార్థ,వరిగంటి నరేష్ లు ఉన్నారు.



# యాదగిరిగుట్టకు ఎన్ని నిధులు కేటాయించారో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమాధానం చెప్పాలి

## ఆర్‌ఎస్ నాయకులు కర్రె వెంకటయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట కు ఎన్ని నిధులు కేటాయించారో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమాధానం చెప్పాలి. కనీసం ఎక్క పైసా కేటాయింపు లో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. కేసీఆర్ ప్రభుత్వం రూ. 20 కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి చెస్తే కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించక పోగా.. ఏమీ అభివృద్ధి జరుగలేదని అసెంబ్లీ లో మాట్లాడటం సరైంది కాదు


త్వరలో అఖిల పక్షం నాయకులతో పట్టణంలో ధర్నా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. -అధికారంలోకి వచ్చి ఏమీ అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.కొండ కింద 140 దేవస్థాన సత్రాలు కొల్పోయాయని అసెంబ్లీ లో మాట్లాడాలని వెంటనే సత్రాలను వెలికితీయాలని కోరారు. ఒక్కప్పుడు దేవస్థాన ఉద్యోగులను బదిలీ చేయాలని చెప్పిన ఎమ్మెల్యే బీర్ల ఇప్పుడు మాట మార్చి వారిని గుట్టపైన కొనసాగించాలని కోరడంపై అంతర్యమేంటో చెప్పాలన్నారు.

ఉద్యోగుల బదిలీ ఆపేందుకు ఎమ్మెల్యే రూ. 2 కోట్లు దండుకున్నారని నియోజక వర్గ ప్రజలు కోడై కూస్తున్నారని గుర్తు చేశారు-మాజీ సీఎం కేసిఆర్ రూ. కోట్లు వెచ్చించి గుట్టను ప్రపంచమే గర్వపడే విధంగా అభివృద్ధి చేయడం తో



పాటు కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ నిర్మించారని, ఇప్పుడు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య షో చేస్తున్నాడని అన్నారు. 100 ఏళ్ళ నుంచే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో గిరి ప్రదక్షిణలో వివిధ ప్రాంతాల నుంచి పాల్గొంటున్నారని తెలిపారు.– కొత్తగా గిరి ప్రదక్షిణ ను ప్రారంభించామని బీర్ల ఐలయ్య గొప్పలు చెప్పుకోవడం కరెక్ట్ కాదన్నారు

గంధమల్ల నిర్మిస్తాం.. తపాసుపల్లి ద్వారా ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలను అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజలకు ఏమీ సమాధానం చెప్పుతారో స్పష్ఠం చేయాలని అన్నారు. 8 నెలల్లోనే బీర్ల ఐలయ్య లంచగొండి ఎమ్మెల్యేగా పేరు సంపాదించుకున్నారు అని విమర్శించారు. ఇంత తక్కువ కాలంలో అవినీతి ఆరోపణలు ఎ్నర్కొంటున్న ఏకైన ఎమ్మెల్యే గా బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోతారని స్పష్టం చేశారు.స్వామీ వారితో రాజకీయాలు చేస్తున్న బీర్ల ఐలయ్య పతనం ఖాయమని అన్నారు. స్వామీ వారి సొమ్మును తిన్న ఏ ఒక్కరూ రాజకీయ మనుగడ సాగించిన దాఖలాలు లేవన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సంఘాల జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 1 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన దళిత సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమును మర్యాదపూర్వకంగా కలిశారు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బత్తుల చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ దళిత విద్యార్థులు చాలామంది నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారి కోసం వెంటనే ఏదో ఒక ఉపాధి ఎస్సీ కార్పొరేషన్ తరఫున చేయాలని మరియు ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు పడుతున్న కష్టాలను గమనించి వారికి ఒక మంచి బాట చూపాలని కోరారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వివిధ రకాల ఉద్యోగాలను సృష్టించి తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ నిరుద్యోగం అనే మాట రాకుండా పనిచేయాలని వాళ్ళు సూచనలు చేశారు అంతేకాకుండా రాష్ట్రంలో చాలామంది గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల ఉపాధి పొందాలని ఆశించారు కానీ వారి ఆశ నిరాశగానే మిగిలింది ఈ ప్రభుత్వంలోనైనా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులను మంజూరు చేసి నిరుద్యోగులైన యువకులకు ఉపాధి కల్పించాలని ఆయన తెలిపారు.

## మెదక్ పాలిటెక్నిక్‌లో సివిల్ ఇంజనీరింగ్‌లో సీటు పొందిన నిరుపేద విద్యార్థి కే. అంజలి



వాయిస్ టుడే జూలై 31 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): మర్కుక్ మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2023 24 విద్యా సంవత్సరము లో పదవ తరగతి పూర్తి చేసుకుని, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసి మెదక్ పాలిటెక్నిక్ లో సివిల్ ఇంజనీరింగ్ లో సీటు పొందిన నిరుపేద విద్యార్థి కే. అంజలి ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతన్న విషయం తెలుసుకున్న మర్కుక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తమవంతు సహాయముగా ఆ అమ్మాయికి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి కళాశాలలో చేరడానికి సహాయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు కర్రోల్ల బిక్షపతి ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థి అంజలి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఇంజనీరింగ్ పూర్తి చేస్తానని సంతోషంతో వ్యక్తం చేసింది. విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ విద్యార్థి అంజలికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తాను కూడా విద్యార్థికి తోచినంత తమ వంతు సహాయం చేస్తానని తెలిపారు. అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి భుజాత, సిహెచ్ నరహరి ప్రసాద్, సిహెచ్ రమేష్ ,పి పద్మా రెడ్డి, ఏ . నాగేశ్వరరావు ఆర్. శ్రీనివాసరావు,లయన్ ఏం రమణారావు,యు. గణేష్, ఎం. సిద్దయ్య , ఫౌజియా మేడం, మాధవి మేడ , పి బుచ్చయ్య మునీర్, శ్రీలత, సిఆర్పి నాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన జి లావణ్య మేడం ఎస్ భ్రమరాం మేడం కూడా ఆర్థిక సహాయం అందించారు.



## కలెక్టర్ గౌతమ్ పొట్రును మర్యాదపూర్వకంగా కలిసిన బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, జులై 31 బోడుప్పల్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.బోడుప్పల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లోని ప్రధానమైన సమస్యలపై చర్చించడం జరిగింది. కలెక్టర్ సమస్యలపై సానుకూలంగా స్పందించటం జరిగింది.మేయరు తో పాటు డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మ రెడ్డి, 14 వ డివిజన్ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నర్సింహా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## క్రాఫ్ట్ టీచర్ కరుణ కుమారికి ఎక్సెలెన్సీ అవార్డు

వరంగల్ జూలై 31 (వాయిస్ టుడే ): అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, హన్మకొండ అసంతా భవన్లో ఫ్రాన్సిస్మిషన్ ఆఫ్ సోషల్ సర్వీసెస్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం నాడు జరిగిన కార్యక్రమంలో కరీమబాద్ ఉన్నత పాఠశాల లో క్రాఫ్ట్ టీచర్ పని చేస్తున్న కరుణ కుమారి కి గత సంవత్సరంలో బాలల రక్షణ మరియు మహిళా సాధికారత, బాలల హక్కులు, బాల్యవివాహాల నిరోధం ఇతర సామాజిక అంశాలపైన విద్యార్థులకు ఇతరులకు అవగాహన కల్పిస్తూ సేవలు అందిస్తున్నందుకు గాను ఆమె ను డీసీపీ రవికుమార్ చేతుల మీదుగా ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, బాలల సంక్షేమ కమిటి సభ్యులు, కరుణ, కోర్డినేటర్ సుదర్శన్, శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్, పోలీస్ శాఖ అధికారులు, ఇతర సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**రంగశాయిపేట యుపి హెచ్ సి, ఉరుసు**

**ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్**

**విధులకు గైరుహజరైన డాక్టర్, ఫార్మసీస్ట్ లకు షో కాజ్ నోటీసులు జారీ**

వరంగల్ జులై 31 (వాయిస్ టుడే) ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా రంగశాయిపేట యుపి హెచ్ సి, ఉరుసు ప్రభుత్వ ఆసుపత్రుల ను ఆకస్మికంగా తనిఖీచేశారు. నిర్వహణకు సంబంధించిన రికార్డుల ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. రంగశాయిపేట యుపి హెచ్ సి లో డాక్టర్, ఫార్మసీస్ట్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మందులను పరిశీలించి, ప్రాథమిక ఆసుపత్రి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ సికేయం ఆసుపత్రికి అనుసంధానంగా వున్న ఉర్సు ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ అక్కడ కూడా డాక్టర్ అందుబాటులో ఉండకపోవడం పై అసహనం వ్యక్తం చేస్తూ సికేయం పర్యవేక్షకులకు రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు. కలెక్టర్ వెంట డిఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, డాక్టర్లు , సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఆయిల్ పామ్ పుగుత్తులను తొలగించండి

వాయిస్ టుడే జూలై 31 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) మర్క్యూక్ మండలంలోని శివర్ వెంకటపూర్ గ్రామాల్లోని రైతు అశోక్ ఆయిల్ పామ్ తోటను మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మరియు ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్ సందర్శించడం జరిగింది. ప్రస్తుతం మర్కుక్ మండలంలోని ఆయిల్ ఫామ్ తోటలు గుత్తులు వేసే దశలో ఉన్నాయని తెలియజేశారు. ఆయిల్ పామ్ తోటలలో పూల గుత్తులను (అబీలేషన్) తీయుట పై రైతుల అవగాహన కల్పించారు. సాధారణంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల్లో పూతకు వస్తాయి. ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయి. తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే, తొలి దశలో వచ్చే పూలను తీసివేయాలి. ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని సూచించారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ములుగు ఆయిల్ పామ్ చెట్టు ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. 8 సంవత్సరాల తరువాత కోకో ,మిరియాలు వంటి అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## రైతు బీమా సద్వినియోగం: ఏఈఓ విష్ణువర్ధన్



వాయిస్ టుడే జులై 31 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలి అని ఏఈఓ విష్ణువర్ధన్ అన్నారు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ రైతులు రైతు బీమా పత్రాలను అందజేసి రైతు బీమా నమోదు చేసుకోవాలని సూచించారు ఆగస్టు 4 వరకు రైతు బీమా పత్రాలు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు మరణానంతరం నామినీకి ఐదు లక్షలు రూపాయలు వచ్చే బృహత్తర పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,

# ముదిగొండలో రైతు రుణమాఫీ సంబరాలు

**మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు ఇంటి నుండి ప్రధాన కూడలి వద్దకు రైతులు, కార్యకర్తలు,నాయకులు భారీ ర్యాలీ**

**ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మల్లు నందిని విక్రమార్క**

ముదిగొండ మండలం జూలై 31 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి,అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా ముదిగొండ మండలం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ముదిగొండ ప్రధాన కూడలి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ముందుగా మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు నివాసం వద్ద భారీగా చేరుకున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నందిని విక్రమార్కకి ఘన స్వాగతం పలికారు అనంతరం బుల్లెట్ బాబు నివాసం వద్ద నుండి ముదిగొండ ప్రధాన కూడలి వద్దకు డప్పులు, నాట్యాలతో పాటల హోరుతో భారీ ర్యాలీ గా వెళ్లారు. అనంతరం ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు పండుగ అని,ఇది రైతు రుణమాఫీ కేవలం ట్రైలర్ మాత్రమే అని అభివృద్ధి,సంక్షేమం ఉరుకులు పెడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఐనాల నరసింహ రావు,మట్టా రవీందర్ రెడ్డి, ఉసికేల రమేష్,బ్లాక్ అధ్యక్షుడు కందిమళ్ల వీరబాబు,మల్లెల అజయ్,మహ్మద్ అజ్గర్,పల్లపాటి కృష్ణ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, గుడిపూడి బుచ్చిరామయ్య, వల్లూరి బద్రారెడ్డి,చెరుకుపల్లి రాంబాబు,చిమ్మసర్తి ఎల్లయ్య, బిక్షాల భిక్షం, భూక్యా ధర్మా,గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు, కొమ్ము నర్సింహా రావు,ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి,పద్మా, ముదిగొండ గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు



బూరుగు శ్రీను, బూత్ ఇంచార్జ్ లు మల్లెల ఉపేందర్, ముధాకర్, బలంతు వెంకన్న, కొండూరి రామాంజనేయులు అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆగస్టు 2న ముఖ్యమంత్రి సభకు ఉపాధ్యాయుల తరలింపు

### తగిన ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ ఆదేశాలు

వరంగల్ జులై 31 (వాయిస్ టుడే) రాష్ట్రవ్యాప్తంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ఆగస్ట్ రెండో తేదీన ఎల్ బి స్టేడియంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు ఉపాధ్యాయులను జిల్లా నుండి తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు సమన్వయంతో జిల్లాలోని 13 మండలాలలో విద్య, మైనారిటీ, గిరిజన ఆశ్రమ పాఠశాలలలో పదోన్నతి పొందిన సుమారు 634 మంది ఉపాధ్యాయులు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగే సభకు హాజరై తిరిగి సురక్షితంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మండలానికి ఒక బస్సు చొప్పున టీజీ ఆర్టీసీ బస్సులలో డ్రైవర్, అటెండెంట్, ఏ ఎన్ ఎం, పోలీస్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఆగస్టు 2న 2 బస్సులు నర్సంపేట మండల కేంద్రం నుండి ఉదయం 6 గంటలకు, 12 బస్సులు ఉదయం 7 గంటలకు వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం నుండి బయలుదేరేలా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, టీజీ ఆర్టీసీ డిపో 1 మేనేజర్ మోహన్ రావు,జిల్లా రవాణా అధికారి లక్ష్మీ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎం ఈ ఓ లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## కలెక్టర్‌ని కూడా వదలని సైబర్ నేరగాళ్లు



వరంగల్ (వాయిస్ టుడే) జులై 31 దేశంలో సైబర్ నేరగాళ్ల దోపిడి హద్దు అదుపు లేకుండా పోతుంది. దీనిలో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగిం చుకుని పలువురి నుంచి డబ్బులు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తు న్నారు. కలెక్టర్ సత్య శారదా మీటింగ్ లో ఉన్నారని అర్జెంట్ గా డబ్బులు కావాలంటూ o94784977145 శ్రీలంక నంబర్ నుంచి మెసేజ్ పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ సత్య శారదా తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వ కండని కలెక్టర్ సూచించారు. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

## సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సభ్యులుగా కరాటే ప్రభాకర్



వరంగల్ జులై 31 (వాయిస్ టుడే) సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ జిల్లా సభ్యుడిగా కొయ్యడ ప్రభాకర్ (కరాటే ) నియమితులైనారు. ఈ మేరకు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆడిషనల్ సెక్రటరీ పి.డా నియేల్ నుంచి ప్రభాకర్ పత్రాన్ని అందుకున్నారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా తను చేస్తున్న సేవలను గుర్తించి సెంట్రల్ విజలిన్స్ కమిషనర్ నియామకం చేశారాని సమస్యల పరిష్కారం కోసం మరింత భాధ్యత గా పనిచేస్తానని ఈ సందర్బంగా అయన తెలిపారు తన నియామకానికి సహకరించిన సెంట్రల్ విజిలెన్స్ ప్రతినిధులకు ప్రభాకర్ తన కృతజ్ఞతలు తెలిపారు అయన ఈ రావడం పట్ల మెగా ఫ్యామిలీ చిరంజీవి అభిమానులు, బుపేష్ నగర్ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.



## టిజి-ఆర్ టిసికి బి వెంకట్ రెడ్డి చేసిన సేవలు మరువ లేనిది

తొర్రూర్ జులై 31 వాయిస్ టూడే: టిజి–ఆర్ టిసి కి బద్దం వెంకట్ రెడ్డి చేసిన సేవ లు మరువ లేనిదని ఆర్ టిసి రీజియన్ మేనేజర్ (ఆర్ఎం) విజయభాను తెలియ చేశారు.బుధవారం తొర్రూర్ డిపో పరిధి లోని వెంకట్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమం లో పాల్గొని డిప్యూటీ ఆర్ఎం మాధవరావు తో కలిసి వారి దంపతుల ను సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు.అదే విధం గా లక్ష లక్ష్యం లో భాగం గా ఉత్తమ ప్రతిభ కన బరిచిన కండక్టర్స్, డ్రైవర్స్ ల కు ప్రశంస పత్రాల ను అందించి అభినందించారు.జూలై మాసం లో తొర్రూర్ డిపో ఉద్యోగులు కండక్టర్స్,డ్రైవర్స్ లు ఆటల పోటీ ల లో గెలు పొందిన వారి కి బహుమతు లు ప్రధానం చేశారు.బద్దం వెంకటరెడ్డి కి డిప్యూటీ ఆర్ఎం మాధవరావు,తొర్రూర్ డిఎం పద్మావతి లు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియ చేశారు.కార్యక్రమం లో ఎంఎఫ్ విజయ్ కుమార్,ఎస్ టిఐ రజిత రెడ్డి,సూపర్డెంట్ లు శ్రీనివాస్,రెడ్డి,మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు 11.57 కోట్ల బోనస్



భీమదేవరపల్లి వాయిస్ టుడే జులై 31: ముల్కనూర్ స్వకృషి మహిళా డెయిరీ సభ్యులకు రూ.11.57 కోట్ల బోనస్ పంపిణీ చేయనున్నట్లు డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ తెలిపారు. బుధవారం సంఘ ప్రధాన కార్యాలయ ఆవరణలో 22 వ వార్షిక మహాసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరై మాట్లాడారు. నేడు 203 సంఘాలతో 24 వేల మంది సభ్యులతో 150 కోట్ల వ్యాపారం చేసే స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్వకృషి స్థానంలో ముల్కనూర్ పేరుతో నూతన లోగోను ఆవిష్కరించారు. అనంతరం అత్యధిక పాల పంపిణీ చేసిన సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం మారుపాటి భాస్కర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, ఆయా సంఘాల సభ్యురాలు, డెయిరీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# దళితులపై 'అపర్ణ' అక్కసు

**ఏళ్లనాటి కాలువను కబ్జాచేసిన 'అపర్ణ డెవలపర్స్'..**

**డ్రైనేజీ నీళ్లు బయటకు వెళ్లకుండా గోడనిర్మాణం**

**ఇళ్లల్లో నిలిచిపోయిన డ్రైనేజీ నీళ్లు.. కాలనీ దుర్గంధమయం**

**డ్రైనేజీ నిర్మిస్తామని మాట ఇచ్చి మరిచారు..**

**అపర్ణ 'కరుణ' చూపాలంటున్న సోమిడి దళితులు**

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: తమకాలనీ పక్కన వెంచర్ పడితే వారి జీవితాలు, వారి కాలనీ అభివృద్ధిచెందుతుందని కళలు కన్నారు. ఆ వెంచర్ కు పదులసంఖ్యల ఎకరాల్లో తమభూములను అమ్ముకున్నారు. చివరకు అదే వెంచర్ ఈరోజు వాళ్లను డ్రైనేజీ నీళ్లల్లో నిలిపింది. ఏమిచేయాలో అర్థంకాక నిస్సహాయులుగా ఉన్నారు. గతంలో చూపిన 'కరుణ' ఇప్పుడు మాయమైంది. వివరాల్లోకి వెళితే గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ పరిధిలోని కాజీపేట మినిమున్సిపాలిటీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సోమిడి దళితకాలనీ పై అపర్ణ డెవలపర్స్ తన అక్కసు కక్కుతుంది. కొన్ని యేండ్లుగా సోమిడి దళితకాలనీకి (ఎస్సీకాలనీ) చెందిన డ్రైనేజీ నీళ్లు సాఫీగా పోతున్న డ్రైనేజీ నీళ్లను ఇప్పుడు బయటకు వెళ్లకుండా గోడనిర్మాణం చేసింది. తమ భూములు అపర్ణ డెవలపర్స్ కు అమ్మినసమయంలో డ్రైనేజీ నిర్మాణం చేయిస్తానని చెప్పి ఇప్పుడు ప్లాట్లు చేశాక గోడనిర్మాణం చేపట్టిందని వారు తమగోడును వెలిబుచ్చుకుంటున్నారు. గోడ పెట్టడంతో గత ఆరునెలలుగా డ్రైనేజీ నీళ్లు బయటకు వెళ్లకుండా కాలనీలోనే ఇండ్ల మధ్యలో నిలిచి ఉండటంతో దుర్గంధం చెందుతుందని వారు చెబుతున్నారు. వర్షం పడినప్పుడల్లా ఇళ్లలోకి నీళ్లుచేరి పాములు, తేళ్లు వస్తున్నాయని అంటున్నారు. సోమిడి మత్తడి నుండి వచ్చే వరదనీరు గతంలో పొలాల గుండా ఎస్సీకాలనీ పక్కనుండి వెళ్లి వడ్డేపల్లి చెరువులో కలిసేదని ఇప్పుడు ఆ కాలువను కబ్జాచేసి అడ్డంగా గోడకట్టడంతో వరదనీరు అంత పొలాల మధ్యలోనే ఉంటుందని కాలనీవాసులు చెబుతున్నారు.

తాము అపర్ణ డెవలపర్స్ కు భూములు అమ్మిన సమయంలో డ్రైనేజీ నిర్మాణం చేయిస్తామని హామీనిచ్చారని.. అప్పటివరకు కాలనీకి చెందిన డ్రైనేజీ నీరు అంత సాఫీగానే వెళ్లిపోయిందని.. భూమి మొత్తం ప్లాట్లు చేసి ఇప్పుడు అన్ని అమ్ముడుపోయిన తరువాత డ్రైనేజీ కి అడ్డంగా గోడకట్టారని దళితకాలనీ వాసులు తెలిపారు. ఇకనైనా అపర్ణ డెవలపర్స్ తమపై కాస్త 'కరుణ' చూపి డ్రైనేజీ నీరు వెళ్లేవిధంగా ఇచ్చిన మాటప్రకారం డ్రైనేజీ నిర్మాణంచేసి దారిచూపించాలని అపర్ణ డెవలపర్స్ యాజమాన్యాన్ని కోరుతున్నారు.

### వెంచర్ యాజమాన్యం డ్రైనేజీ నిర్మించాలి



డ్రైనేజీ నీళ్లు వెళ్లడానికి దారిలేకపోవడంతో ఇళ్లల్లో నే నీళ్లు నిలుస్తున్నాయి. దాంతో పాములు, జనిగెలు, తేల్లు వస్తున్నాయి. దోమలతో సతమతమవుతున్నాము. ఇన్ని సంవత్సరాలుగా పోయిన డ్రైనేజీ నీళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదో వెంచర్ వాళ్లకు తెలియాలి. ఇప్పటికైన వెంచర్ యాజమాన్యం ఇచ్చిన మాటప్రకారం డ్రైనేజీ నిర్మించాలని కోరుతున్నా. అధికారులు స్పందించి సత్వర పరిష్కారంచేయాలి. **– పొలెపాక లక్ష్మీ, గృహిణి**

### దళితులమనే పట్టించుకోవడంలేదు..



మేము దళితులమనే మమ్మల్ని ఎవరు పట్టించుకోవడంలేదు. డ్రైనేజీ వాటర్ నిల్వడం వలన పసిపిల్లలు, వృద్ధులు రోగాలబారిన పడుతున్నారు. మునిసిపల్ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న ఫలితంలేకుండా పోతుంది. చివరకు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లిన సమస్య పరిష్కారం చేయడంలేదు. కేవలం ఎస్సీ లమనే మమ్మల్ని పట్టించుకోవడంలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఒకసారివచ్చి మా పరిస్థితులను చూడాలి. లేనిపక్షంలో మేము మీ ఇండ్లకు, కార్యాలయాలకు వచ్చి నిరసన తెలుపుతాం.

**– మంద కుమారస్వామి, రిటైర్డ్ ఉద్యోగి**

### అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి..



కాలనీ ఏర్పాడినప్పటి నుంచి డ్రైనేజీ వాటర్ పొలాలగుండా సోమిడి కుంటలోకి వెళ్లేది. మా భూములు అమ్మేవరకు కూడా మా డ్రైనేజీ వాటర్ ను పోనిచ్చారు. ప్లాట్లు చేసినతరువాత మా డ్రైనేజీ వాటర్ బయటకు పోకుండా గోడ అడ్డుగాకట్టారు. గోడకట్టడంతో డ్రైనేజీ వాటర్ తిరిగి ఇళ్లలోకి చేరుతుంది. దీంతో దోమలు ఎక్కువై జ్వరాలు, వాంతులు, విరేచనాలు అవుతున్నాయి. మా రోజువారీ కష్టం దోమల వలన వస్తున్న రోగాలతో వైద్యం చేయించుకోవడానికే సరిపోతుంది. మా కాలువను కబ్జాచేసుకొని గోడకట్టారు. కాలువను వదిలివేసి గోడకడితే ఈ సమస్య వచ్చేదికాదు. ఇకనైనా అధికారులు స్పందించి వెంచర్ పై చర్యలుతీసుకొని గోడను తొలగించి మా దళితులకు న్యాయంచేయగలరు.

**– కుమ్మరి స్వామి, రోజువారీ కార్మికుడు**

# మొక్కలు నాటిన కమిషనర్ శ్రీనివాస్



పెద్దపల్లి జిల్లా: జూలై. 31 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం కమీషనరేట్ లో ఘనంగా 75వ వన మహోత్సవ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుంది. పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఐజి ప్రతి ఒక్కరు.. %జూాజన ాాచీజు ్రాూాచీ ాాచీజు%" అనే నినాదం తో మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా ఈరోజు రామగుండము పోలీస్ కమీషనరేట్ ఆవరణలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) , పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. మొక్క చెట్లుగా ఎదిగి అవి కార్బన్ డై ఆక్సైడ్ తీసుకోని మనకు తిరిగి ఆక్సిజన్ అందించి మనల్ని కాపాడేందుకు అంతగా కృషి చేస్తుందని అన్నారు. భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరైమన వాటిలో మొక్కలు ప్రధానమైనవనీ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలన్న, వర్షాలు కురవాలన్నా, కాలుష్యం నివారణ చేయాలన్న చెట్లు నాటడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మొక్కలు నాటడం వలన పచ్చదనాన్ని పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, కమీషనరేట్ పరిధి సీఐఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, అటవీ శాఖ అధికారులు, రామగుండం ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్

కరీంనగర్ జులై 31(వాయిస్ టుడే )కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి ఏ కారణం చేతనైనా సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు సైతం ఓపెన్ చేస్తామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సాంబమూర్తి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్త ట్రాక్టర్ రాక ఇబ్బంది పడుతున్నా రత్నంపేట గ్రామ ప్రజలు

### గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది...




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 31: బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో గత పదిరోజుల నుంచి గ్రామంలో చెత్త ట్రాక్టర్ రాకపోవడం వల్ల గ్రామస్తులు చెత్తను ఎక్కడ పోయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ని చెత్త ట్రాక్టర్ గ్రామంలోని రావడంలేదని గ్రామస్తులు గురజాల శ్రీధర్ అడుగగా గ్రామపంచాయతీలో డబ్బులు లేవని సమాధానం ఇచ్చారనీ పరిపాలన పర్యవేక్షణ లేకపోవడం వల్ల పారిశుద్ధ్యం, పూర్తిగా లోపించింది. చెత్త పేరుకుపోవడంతో గ్రామంలో జ్వరాల బారిన పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితిలోకి వచ్చారని ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి దృష్టి పెట్టి, గ్రామస్తులు సమస్యలతో ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుడిగా శ్రీధర్ విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

# నేతన్నలపై కాంగ్రెస్‌కు కనికరం లేదు... ఉపాధి చూపెట్టకుండా గోసపెడుతుంది

**గర్షకుర్తి పవర్ లూమ్స్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**సమస్య పరిష్కారమయ్యే వరకు బిజెపి అండగా ఉంటుంది**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**




కరీంనగర్ జులై 31(వాయిస్ టుడే )పవర్ లూమ్స్ నేత కార్మికుల కు పని కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని , నేతన్నల కు ఉపాధి లేక , ఆకలితో అలమటిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చేస్తుందని , గర్షకుర్తి పవర్ లూమ్స్ కార్మికులు ఉపాధి కోసం ఆందోళనలు చేస్తున్న వారి సమస్యలు ప్రభుత్వం తమకు పట్టదు అన్నట్లుగా వ్యవహరిస్తుందని, నేతన్నలపై కాంగ్రెస్ కు కనికరం లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఉపాధి కోసం గత కొన్ని రోజులుగా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామ పవర్ లూమ్స్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష కు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, స్థానిక బిజెపి బిజెపి శ్రేణులు బుధవారం రోజున కార్మికుల కు సంఘీభావాన్ని, మద్దతు తెలియజేశారు . ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెల్లల కాలం గడిచిన నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు చూపెట్టలేక పోతునందుకు సిగ్గుపడలన్నారు. ముఖ్యంగా గర్షకుర్తి పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమలను నమ్ముకొని ఎంతో మంది నేత కార్మికులు, కుటుంబా లు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో బతుకమ్మ చిరెలతో వస్త్ర పరిశ్రమలకు ఆర్డర్ లు ఉండేవని, ప్రస్తుతం అలాంటి ఎ ఒక్క ఆర్డర్ లేకపోవడం తో ఉపాధి లేకకార్మికులు అల్లాడిపోతున్నాన్నారు. వస్త పరిశ్రమకు, కార్మికుల భవిష్యత్తు కోసం కాంగ్రెసు నేటి కి ఏ లాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. గత ఐదు రోజులుగా నేత కార్మికులు ఇక్కడి ప్రాంతంలో ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై ఆయన మండిపడ్డారు. నేతన్నల బతుకులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన లేదా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు . నేతన్నలకు ఉపాధి చూపెట్టకపోతే జీవితాలు గడవలేని పరిస్థితి ఉందన్నారు. ఉపాధి లేక ఆకలితో అలమటించి ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు గతంలో ఇక్కడ జరిగాయని, మళ్లీ అలాంటి పరిస్థితి ఇక్కడ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గర్షకుర్తి వస్త్ర పరిశ్రమకు ఆర్డర్స్ ఇవ్వాలని, నేత కార్మికులకు ఉపాధి చూపెట్టాలని, ఇక్కడి ప్రాంతంలో నేత కార్మికులకు భరోసా కల్పించి ఆదుకోవడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గర్షకుర్తి పవర్లూమ్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బిజెపి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షుడు కొత్తపెల్లి వాసాల రమేష్ చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, మండల ఆధ్యక్షులు కోల అశోక్, జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకట్ రమణారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుల శ్రీపతి చంద్రశేఖర్, మాజీ సర్పంచి కమటం రాయ మల్లు, చేనేత సెల్ జిల్లా కో కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్,సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ ఆకుల మనోహర్ పటేల్, మండల ఉపాధ్యక్షులు వోడ్నాల రాజు, మండల కార్యదర్శి దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్ దళిత మోర్చా మండల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు చిందం ఆంజనేయులు సదాల భాస్కర్ దాసరి రాజు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆనంద్ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

**పలువురిని ఆకట్టుకున్న చిన్నారుల పోతరాజు వేషాలు**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 31: ఆషాడం మాసం అంటేనే తెలంగాణలో బోనాలకు ప్రసిద్ధి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలిపేందుకు మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన పోతరాజు వేషాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల నుండి బస్టాండ్ ప్రాంతం వరకు ఉపాధ్యాయులు డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్ళగా చిన్నారులు వివిధ వేషాదారుల్లో నృత్యాలు చేస్తూ తరలి వెళ్లారు ఈ సందర్భంగా చిన్నారుల ప్రదర్శన చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బిల్ల ఆనందం మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆషాడ మాసంలో బోనాలకు ప్రసిద్ధిగాంచిందని అన్నారు. చిన్నారులకు సాంస్కృతి సాంప్రదాయాలను తెలిపేందుకే బోనాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిల్ల ఆనందం ,కృష్ణ హరి ,రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

## గుండారంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జూలై 31 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం గ్రామంలో బుధవారం రుణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గ్రామస్తులు, రైతులు కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి పట్ల రైతులకు ఎనలేని ప్రేమ ఉందని అన్నారు. రైతులకు ఒకవైపు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తూనే రైతు భరోసా కూడా ఇస్తానని చెప్పడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.పంటలు నష్టపోతే నష్టపరిహారం కూడా బీమా ద్వారా చెల్లిస్తామని చెప్పటంతో రైతులకు మరింత కష్టం తప్పిందన్నారు.అక్కడక్కడ కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ ప్రచారాన్ని నాయకులు కార్యకర్తలు ప్రజలు తిప్పి కొట్టాలన్నారు.ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలను,మరోవైపు శాశ్వత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు పందిర్ల సుధాకర్ గౌడ్, దేవేందర్ బండారి బాల్ రెడ్డి, నేలపల్లి శ్రీనివాస్,సూడిద రాజేందర్,బానోతు రాజు నాయక్, భాస్కర్ ,మల్లయ్య, శ్రీనివాస్,నారాయణ,నర్సయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేషెంట్లకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలి: దాసరి ఉష



సుల్తానాబాద్ న్యూస్,పెద్దపల్లి జిల్లాజూలై31(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం లో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మెడికల్ సూపర్డెంట్ మాధవిలత ను కలిసి వైద్యం ప్రజలకు అందించాలని కోరిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్క వ్యక్తికి కావాల్సింది వైద్యం అందరికీ నాణ్యతమైన వైద్యం ఉండాలంటే ప్రభుత్వ హాస్పిటల్ ప్రజలకు వైద్యం అందించాలి, రాత్రి మహిళ కు బైక్ తగిలి కింద పడిపోతే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే కనీసం ఒక ఇంజక్షన్ వేయలేదని అన్నారు,పట్టణంలో ఉన్న ఆసుపత్రి కేవలం ముప్పై పడకల ఆసుపత్రి పేరు మాత్రమే ఎలాంటి ఫెసిలిటీస్ లేవని ప్రజలు చెబుతున్నారని అన్నారు, ముప్పై పడకల హాస్పిటల్ ఉన్నా మళ్లీ కరీంనగర్ కి వెళ్ళవలసి వస్తుంది అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడున్న ప్రభుత్వానికి తేడా ఉందని చెప్పుకొచ్చారు కెసిఆర్ ప్రభుత్వంలో బిడ్డకి జన్మనిచ్చిన తల్లులకు కేసీఆర్ కిట్టు వారి పోషికాహారానికి కావలసినంత ఆర్థిక సదుపాయం కల్పించారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న ప్రజలకు సరైన వైద్యం కూడా అందించలేకపోతున్నారు, బ్లడ్ టెస్ట్ చేయడానికి ఎవరూ లేరని అన్నారు, ప్రభుత్వం ప్రజల మంచి కోరుతూ వైద్య సదుపాయానికి కావాల్సిన బడ్జెట్ ని ఇంకా పెంచాలి, కానీ,వైద్యానికి బడ్జెట్ ని తగ్గిస్తున్నారని తెలిపారు.

ప్రజల ప్రాణాలు పోతే పోనీ అంటూ నిర్లక్ష్య ధోరణి దిశగా ఆలోచించి ప్రభుత్వ ఆసుపత్రిలో సరియైన చికిత్స లేకుండా చేసి ప్రవేట్ ఆసుపత్రికి వెళ్లాలని పేద ప్రజల పైన కుట్రపూర్తంగా బడ్జెట్ వైద్యానికి కేటాయించలేకపోతున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితమైన మోసంలో, వైద్య రంగం లో తొమ్మిది వందల పది కోట్ల రూపాయలను బడ్జెట్ తక్కువ చేయడం జరిగిందని అన్నారు,కెసిఆర్ కిట్టు బిడ్డకు జన్మనిచ్చిన తల్లులకు అందడం లేదు ముఖ్యంగా అందకపోవడానికి కారణం కేసీఆర్ అనే పేరు ఉంది అని కిట్టు అందించడం లేదని ఆడబిడ్డ పుడితే పన్నెండు వేల రూపాయలు మగ బిడ్డ పుడితే ఎనిమిది వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎలాంటి సదుపాయాలు లేవని చెప్పడం జరిగింది, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కూలీ తీసుకొని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేవని ప్రైవేటు హాస్పిటల్ లో వారు కష్టపడ్డ డబ్బులతో మందులు తీసుకోవడం జరుగుతుంది ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలను అందించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఎండి వాహిద్, ఎంపీటీసీ గుర్రం సంపత్, టిఆర్ఎస్ యూత్ నాయకులు ఆరేపల్లి ప్రశాంత్, గోసుకుల కుమార్, కల్వల రాజు, అర్జున్, శ్రావణ్, సాగర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## గంజాయి,దొంగతనం కేసులలో నిందితులుగా ఉన్న వారు వారి నేరప్రవృతిని మార్చుకోవాలి

**గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్**

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 31:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో పట్టుబడిన వారికి బుధవారం స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధలాలని లేని పక్షం లో హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో ఉన్న పాత నేరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నేరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేదలాలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ %డ% డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు.అనంతరం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ

ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్ గౌడ్ , ఎస్.ఐ రామ్మోహన్ ,సిబ్బంది పాల్గొన్నారు.



## జల్సా లకు బానిసలై!

**అడ్డంగా దొరికిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠా**

**పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**

సుల్తానాబాద్ న్యూస్, పెద్దపల్లి జిల్లాజూలై 31(వాయిస్ టుడే) జలసాలకు బానిసలై అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఆలోచనతో పందెం కోళ్ల దొంగలుగా మారి అడ్డంగా దొరికిపోయారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో పందెం కోళ్ల దొంగతనాలు చేస్తూ జైలు జీవితం గడపడం తిరిగి వచ్చి మళ్లీ పందెం కోళ్ల దొంగతనాలు చేయడమే వృత్తిగా ఎంచుకున్న నిందితుల వివరాలను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, వివరించారు. బుధవారం సుల్తానాబాద్ పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూలై ఇరవై ఆరు తేదీన సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన చీటీ సతీష్ రావు, కు చెందిన ఇరవై రెండు నాటు కోళ్లను దొంగ లించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం సిపి శ్రీనివాసులు, పెద్దపల్లి డిసిపి చేతన, ఆదేశాల మేరకు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సై నరేష్ కుమార్, బృందం చాకచక్యంగా నిందితులను అదుపులోకి తీసుకున్నారని వివరించారు, నిందితులు మేచర్ల ఏసుబాబు ముప్పై ఎనిమిది సంవత్సరాలు బీసీ కాలనీ పరిటాల కంచికచర్ల మండలం ఎన్టీఆర్ జిల్లా. గ్యార విష్ణు ఇరవై ఆరు సం గోకరాజు పల్లి కాలనీ వీర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా. మేచర్ల కిషోర్ ముప్పై ఎనిమిది సంవత్సరాలుసం బీసీ కాలనీ జిమ్మవరం వీర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా. ముగ్గురిపై గతంలో ఏడు కోళ్ల దొంగతనం కేసులు నమోదయ్యాయని దొంగ తనాన్ని వృత్తిగా ఎంచుకున్న వీరు ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో పగలు రెక్కి నిర్వహించి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతూ విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేయడం వృత్తిగా ఎంచుకున్నారని వివరించారు. దొంగ లించిన కోళ్లను దొంగలకు చెందిన షిఫ్ట్ కార్ లో విక్రయించేందుకు నిందితులు వెళుతుండగా నూతన టెక్నాలజీని వినియోగించి బుధవారం ఉదయం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిందితుల తో పాటు ఇరవై రెండు నాటు కోళ్లను అదుపులోకి తీసుకున్నామని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై నరేష్ కుమార్, ఏఎస్ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ తిరుపతి నాయక్, రమేష్, రాజకుమార్, రమేష్, లను అభినందిస్తూ రివార్డులు అందించారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి ప్రణీత



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 31 : మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ప్రణీత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి స్టాక్ ఉన్న ఫర్టిలైజర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రణీత మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను పురుగుమందులను అందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ తో పాటు ధరల పట్టికను ఏర్పాటు చేయాలని తెలిపారు.